RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 145 | శనివారం, 14 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-



## దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్

- రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదు
- ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించింది
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- భారతదేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు
- ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయి
- బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాల అభివృద్ధి



## 'ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం' స్ఫూర్తితో మహా కుంభమేళా

- ప్రజలందర్నీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా
- ఎంతరెందరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు
- కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయి
- వచ్చే ఏడాది జరిగే మహాకుంభ మేళా దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతను సమున్నత శిఖరాలకు చేరుస్తుంది


# అంతు చిక్కని రేవంత్ వ్యూహం

- ఉద్యమకారులకు అండగా... కాంగ్రెస్
- ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు ముద్రపడింది
- ఆ ముద్రను తొలగించేందుకు ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్న కీలక కళాకారుల్ని, ఉద్యమకారుల్ని కాంగ్రెస్ తన వైపు తిప్పుకునేందుకు ట్రై చేస్తోందని టాక్
- ఇప్పటికే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించి ఆ పాట రాసిన అందెశ్రీని తమ వైపు తిప్పుకోగలిగారు.



హైదరాబాద్

కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వ పాలన వేడుకలు గులాబీ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గులాబీ పార్టీలో ఓ ఎమ్మెల్సీని డిఫెన్స్‌లోకి లాగింది. ప్రజా పరిపాలన వేడుకల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కొత్త రూపం ఇస్తూ.. సచివాలయంలో ఆవిష్కరించింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన కొంతమందికి కళాకారులకు సర్కార్ కోటి రూపాయాల నజరానాలు ప్రకటించింది. పైగా ఇంటి స్థలాన్ని కూడా ప్రకటించింది. ఇదంతా బాగానే ఉంది కానీ. నజరానా ప్రకటించిన జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పేరు కూడా ఉండడం పెద్ద చర్చకు దారితీసింది.కవి గోరటి వెంకన్న.. తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. తన రాగాలతో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు. తెలంగాణ ప్రజల్ని ఉద్యమం వైపు నడిపించారు. ప్రజాకవి గోరటి వెంకన్న హృదయమంతా పాటల సవ్వడితోనే



## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టులు మృతి
- బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసుల కూంబింగ్
- ఘటనా స్థలంలో రెండు బోర్ గన్స్, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రి స్వాధీనం
- దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం



ఇకనైనా రైతులకు క్షమాపణ

## చెప్పి కేసులు రద్దు చెయ్యి

### సీఎం రేవంత్‌కి కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్

లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటనలో కంది సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డిని సస్పెండ్ చేయడంతో పాటు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌పై విచారణకు ఆదేశిండంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని



'ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం' స్ఫూర్తితో మహా కుంభమేళా

- ప్రజలందర్నీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా
- ఎంతరెందరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు
- కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయి
- వచ్చే ఏడాది జరిగే మహాకుంభ మేళా దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతను సమున్నత శిఖరాలకు చేరుస్తుంది



చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు

# నేటి కార్యక్రమం అద్దంపట్టింది

- రైతన్నల తొలి పోరాటం విజయవంతమైందన్న జగన్
- చంద్రబాబు మోసాలను నిలదీస్తూ రైతులు రోడ్డెక్కారని వెల్లడి
- రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ శ్రేణులను అభినందిస్తున్నానంటూ ట్వీట్

అమరావతి

కూటమి ప్రభుత్వ దగా పాలనపై రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది అంటూ వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతులు ఇవాళ రోడ్డెక్కారని వెల్లడించారు. రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ కార్యకర్తలు, నేతలకు అభినందనలు తెలుపుతున్నానని జగన్ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆరు నెలల పాలనకే చంద్రబాబుపై

ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్



- ఇద్దరు మావోయిస్టులు మృతి
- బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసుల కూంబింగ్
- ఘటనా స్థలంలో రెండు బోర్ గన్స్, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రి స్వాధీనం
- దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం

# చంద్రబాబు వెన్నంటే ఉంటా

- కుల, మత, ప్రాంతాల పరంగా కొట్టుకునే రోజులు ఇక పోయాయి
- రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసే పరిస్థితులు ఇక ఉండవన్నారు
- చంద్రబాబుకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుషుతో పాటు మంచి ఆరోగ్యం ఇవ్వాలని
- "చంద్రబాబు నా గౌరవ మర్యాదలు ఎక్కడా తగ్గకుండా చూస్తూ నన్ను నమ్మిన ప్రజలకూ గౌరవం ఇస్తున్నారు
- అలాంటి చంద్రబాబు గౌరవం నేను ఏ రోజూ తగ్గించను"



అమరావతి

రాష్ట్రానికి తక్కువలో తక్కువగా దాదాపు రెండున్నర దశాబ్ధాల పాటు రాజకీయ సుస్థిరత ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల, మత, ప్రాంతాల పరంగా కొట్టుకునే రోజులు ఇక పోయాయన్నారు. రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసే పరిస్థితులు ఇక ఉండవన్నారు. చంద్రబాబుకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయుషుతో పాటు మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "చంద్రబాబు నా గౌరవ మర్యాదలు ఎక్కడా తగ్గకుండా చూస్తూ నన్ను నమ్మిన ప్రజలకూ గౌరవం ఇస్తున్నారు. అలాంటి చంద్రబాబు గౌరవం నేను ఏ రోజూ తగ్గించను"

# సంపాదకీయం

## అడ్వకేట్ల గౌరవం కాపాడాలి!

2019%-%20లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సర్టిఫికెట్లు ఐదు సంవత్సరాల కాలపరిమితికి జారీ చేశారు. అవి తయారు చేసి ఇచ్చేసరికి 2022 వచ్చేసింది. 2020, 2021లలో కరోనా వల్ల కోర్టులు జరగలేదు. అయినా 2025 జనవరి 1కి సర్టిఫికెట్ల కాల వ్యవధి ముగిసినందున మరల ఐదేళ్లకి రెన్యువల్, కొత్తగా ఐదు సంవత్సరాల ప్రాక్టీస్ ముగిసినవారు వెరిఫికేషన్ చేయించుకోవాలని బార్ కౌన్సిల్ సర్క్యులర్ ఇచ్చింది. దాని ప్రకారం డిసెంబర్ 21లోగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లు పంపించుకోవాలి. 2019%-%2020లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లు పెట్టమని అన్నప్పుడు, డిగ్రీ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయాలని, ఫేక్ సర్టిఫికెట్లు ఉన్నవారిని తొలగించాలన్నది ఉద్దేశ్యమని చెప్పారు. కొన్ని ఫేక్ సర్టిఫికెట్లు కనుగొన్నట్లు ప్రకటించారు. అయితే సకాలంలో అప్లికేషను పెట్టుకోలేని వారు, కొన్ని కారణాల వల్ల డిగ్రీ సర్టిఫికెట్లు దగ్గర లేని వారు సర్టిఫికెట్లు పొందలేకపోయారు. వారిలో చాలా మంది సక్రమంగా బిఎల్/ఎల్ఎల్బి చదివి డిగ్రీ పొంది, బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారున్నారు. వీరంతా గౌరవప్రదంగా అడ్వకేట్ అనే స్టేటస్ ఉంచుకోవాలి అనుకున్నవారే. అలాగే కొంతమంది ఆడవాళ్ళు కుటుంబ బాధ్యతల వలన ఏక్టివ్ ప్రాక్టీస్ చేయలేకపోయినా, తమ అడ్వకేట్ హోదా ఉంచుకుని, తెలిసిన వారికి సలహాలు ఇస్తూ గౌరవం పొందుతున్నారు... ఇలాంటి వారు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందలేకపోయారు. ఇప్పుడు మళ్లీ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యువల్ అప్లికేషన్లు పెట్టమని ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా చూపించడానికి 5 వకాల్తాలు, 5 మెమో ఆఫ్ అప్పియరెన్స్‌లు, డ్రాఫ్టింగ్ డీడ్స్‌కు సంబంధించిన ఆధారాలు పెట్టాలి. లేదా కోర్టు వెబ్‌సైట్ లేదా కాజు లిస్టులో న్యాయవాది పేరు ఉంటే వాటిని, లేదా తీర్పు/ఆర్డరు కాపీలలో న్యాయవాది పేరు ఉంటే వాటిని జతపరచాలి. ఈ ఆధారాలు జత చేయకపోతే బార్ కౌన్సిల్ లిస్టు నుంచి సదరు అడ్వకేట్ పేరును తొలగిస్తారు. వారు ప్రాక్టీస్ చేయడానికి, ఓటింగులో పాల్గొనడానికి అర్హత కోల్పోతారు. ఈ నిబంధనలు అడ్వకేట్లకు సమస్యగా మారుతున్నాయి. బార్ కౌన్సిల్ ఎన్నికలలో ప్రాక్టీస్ చేస్తున్న వారినే ఓటర్లుగా నమోదు చెయ్యాలని, బార్ కౌన్సిల్ సభ్యులుగా ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్లకే అవకాశం కల్పించాలి అనుకోవడం కొంత సబబే. కానీ ఎన్నికలకు, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్ ఎన్‌రోల్‌మెంట్‌కు ముడిపెట్టడం సరైనది కాదు. అడ్వకేట్ చట్టం, బార్ కౌన్సిల్ రూల్స్ ప్రకారం న్యాయ డిగ్రీ పొంది, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారందరూ అడ్వకేట్లుగా ప్రాక్టీస్ చేయడానికి అర్హులు. కానీ ఈ నిబంధనల వల్ల కొందరు అడ్వకేట్లకు సమస్య వస్తోంది. కొంతమంది అడ్వకేట్లు ఛాంబర్ ప్రాక్టీస్ చేస్తూ ఉంటారు. వారి సలహాలు, డ్రాఫ్టింగ్ కక్షిదారులకు, సహ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరం. వారు రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయకపోయినా అడ్వకేటుగా గౌరవం పొందుతుంటారు. మరికొంత మంది అడ్వకేట్లు తమ సీనియర్ల దగ్గర పనిచేస్తూ ఉంటారు. సాధారణంగా సీనియరు మాత్రమే కోర్టులో వకాల్తా వేస్తారు. జూనియర్ అడ్వకేట్ వకాల్తానామాపై సీనియర్‌తో పాటు సంతకం చెయ్యకపోయినా, సీనియర్ తరపున కేసు విచారణ చేసే విధానం అమలులో ఉంది. కొన్ని కారణాల వల్ల జూనియర్ అడ్వకేట్లతో వకాల్తా సంతకం చేయించరు. కోర్టుల్లో వకాల్తా వేసి కేసులు వాదించడమే కాదు, తాము న్యాయ డిగ్రీ పొందిన జ్ఞానంతో నలుగురికి అవసరమైన న్యాయ సలహాలు ఇవ్వడం కూడా అడ్వకేట్లకు గౌరవం. అందుకు అడ్వకేట్‌గా రిజిస్ట్రేషన్, గుర్తింపు ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఈ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ నిబంధనల వల్ల వారందరూ అడ్వకేట్ గుర్తింపునకు దూరమవుతున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, ఆడిటర్లు... తమ అసోసియేషన్లలో సభ్యులకు ఇటువంటి నిబంధనలు పెట్టలేదు. డాక్టర్లు వైద్యం చేయకపోయినా, ఇంజనీర్లు ఏ ప్రాజెక్టులలో పనిచేయక పోయినా, ఆడిటర్లు ఆడిట్లు చేయకపోయినా, వారందరినీ అసోసియేషన్లలో సభ్యులుగా ఉండనిస్తున్నారు. అటువంటప్పుడు అడ్వకేట్లకే ఈ ప్రాక్టీస్ నిబంధనలు ఎందుకు రూపొందించారో తెలియదు. ఇది ఎవరి ఆలోచన అయినా ఆమోదయోగ్యంగా లేదు. అడ్వకేట్లు, వారి సంఘాలు, బార్ అసోసియేషన్లు దీని గురించి సరైన ఆలోచన చేయాలి. బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఓటర్లుగా పాల్గొనడానికి వేరే పద్ధతులలో ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టవచ్చు. అంతేకానీ బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటర్ల జాబితాకు, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా రిజిస్ట్రేషన్‌కు ముడి పెట్టడం సరికాదు. అడ్వకేట్ అనేది ఒక గౌరవం. ప్రాక్టీస్ చేసినా, చేయకపోయినా, అడ్వకేట్‌గా ఎన్‌రోల్‌మెంట్ కావడం న్యాయ డిగ్రీ పొందిన వారి హక్కు, గౌరవం. ఆ గౌరవాన్ని కాపాడండి.

# ఆ నలుగురైనా మిగులుతారా!?

జగన్మోహన్‌రెడ్డి జమానాలో జరిగిన వ్యవహారాలు ఒక్కొక్కటీ బయటపడుతుంటే దిగ్భ్రాంతి కలుగుతోంది. ఎన్నికల్లో జగన్ అలవిగాని హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చడానికి ఎక్కడెక్కడి నిధులూ మళ్లించి, అభివృద్ధిని గాలికి వదిలేశారనే ఇంతదాకా చాలా మంది నమ్ముతూ వచ్చారు. అయితే ఐదేళ్లూ జరిగింది నిధుల మళ్లింపు కాదు, నిధుల దోపిడీ అని తాజా పరిణామాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల్లో గెలవడం కోసం ఖజానా శక్తికి మించి, ప్రజల వాస్తవ అవసరాలకు మించి వాగ్దానాలు ఇచ్చేయడం రాజకీయాల్లో దశాబ్దాల కిందటే మొదలైంది. ఈ విషయంలో ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీలు కూడా పోటీపడుతున్నాయి. అలివిగాని హామీలు ఇచ్చినవారు, గెలిచాక వాటి అమలుకు తంటాలు పడుతుంటారు. ప్రభుత్వ పాలనకు ఇవి కొరకరాని కొయ్యలుగా మారిన వైనాన్ని జగన్ పాలనలో స్పష్టంగా చూశాం. నిజానికి వీటి ముసుగులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వనరుల దోపిడీ విపరీతంగా జరిగింది. సన్నబియ్యం ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పి, ముతకబియ్యమే ఇచ్చినా జనం ఆగ్రహించలేదు కానీ, ఆ ముతకబియ్యాన్ని కూడా పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేసిన తీరు చూసి మాత్రం ముక్కున వేలేసుకుంటున్నారు. జగన్‌కి అత్యంత సన్నిహితుడి సారథ్యంలోనే కాకినాడ పోర్టు నుంచి ఈ తంతు జరిగిందని వెల్లడి కావడంతో రాష్ట్రం పరువు బంగాళాఖాతంలో కలిసిపోయింది. పోర్టులను లాగేసుకోవడం, తన వాళ్లకు అప్పగించేయడం, అడ్డంగా కరెంటు కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం, బలవంతపు భూ ఆక్రమణలు, రాజధాని పేరుతో విశాఖలో సాగించిన దందాలు, మద్యం మోసం, ఇసుక మాఫియా.. ఇవన్నీ చూస్తుంటే%-% ఇట్లా కూడా పాలన చేయవచ్చా అనే ఆశ్చర్యం కలుగుతుంది. అబద్ధాన్ని దబాయించి నిజమని చెప్పే తీరు చూస్తుంటే, రాష్ట్ర భవిష్యత్తు పట్ల భయమేస్తుంది.ంధ్రప్రదేశ్‌లో ఏదో అద్భుతం జరుగుతుందనే ఆశతోనే అన్ని సామాజికవర్గాలూ కలిసి 2019లో జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాయి. ఆయన మాత్రం ఒక్కటే సామాజికవర్గాన్ని నెత్తిన పెట్టుకున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ అదే సామాజికవర్గానికి చెందిన నలుగురి మీదే నమ్మకం పెట్టుకున్నారు. రాష్ట్రం నాలుగు దిక్కులా ఆ నలుగురికీ పగ్గాలిచ్చి దోపిడీకి ద్వారాలు తెరిచేశారు. విశాఖ కేంద్రంగా ఒకరూ, గోదావరి జిల్లాల మీదకు ఒకరూ, దక్షిణాంధ్రలో ఒకరూ, రాయలసీమలో మరొకరూ దోపిడీ ప్రతినిధులుగా వ్యవహరించారు. వారి అధికార దర్పానికీ, నోటికీ, చర్యలకూ అడ్డూ అదుపూ లేకుండాపోయింది. విచిత్రం ఏమిటంటే.. జగన్ ఇచ్చిన అపరిమిత అధికార పగ్గాలతో ఎడాపెడా చెలరేగిపోయిన ఈ నలుగురూ%-% రాష్ట్రంలో పాత కుంభకోణాల పుట్ట పగులుతూ ఉన్న ఈ సమయంలో మొహం చాటేస్తున్నారు. మీడియా ముందుకు కూడా పెద్దగా రావడం లేదు. పార్టీకీ, జగన్‌కీ రక్షాకవచంగా నిలబడడం లేదు. 'కాటికి పోయేప్పుడైనా నలుగురు ఉండాలి' అని తెలుగునాట ఒక సామెత ఉంది. కనీసం నలుగురినైనా నమ్మకంగా నిలుపుకోవాలని దాని ఉద్దేశ్యం. పాపం.. జగన్ పాపాల భారాన్ని మోయడానికి ఆ నలుగురూ కూడా మిగిలేట్టుగా కనిపించడం లేదు భారతదేశపు రాజకీయాల్లోనే జగన్ మాట, ప్రవర్తన, వ్యవహారశైలి, పాలన.. సామాజిక, రాజకీయ, మనస్తత్వ శాస్త్రాల్లో ఒక కేస్ స్టడీ అవుతుంది. తొలినాళ్లలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జపం చేసిన ఆయన, ఆ తర్వాత దానిని వదిలేశారు. తండ్రికి నమ్మకస్తులైన నేతలు ఎవరినీ జగన్ చేరదీయలేదు. అవసర కాలంలో అమ్మనీ, చెల్లినీ రాజకీయ పావులుగా ఉపయోగించుకుని, అవసరం తీరాక దూరం పెట్టేశారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను తొలుత 'అన్నా' అని సంబోధించి, ఆ తర్వాత వారితో జగన్ వ్యవహరించిన తీరు అందరూ గమనించారు. వైసీపీ అంటే జగన్ మాత్రమే అన్నట్టుగా అధికారంలో ఉన్నపుడు ప్రవర్తించిన ఆయన తీరు, ఇప్పుడూ మారలేదు. అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన ఇటువంటి నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలనే పాఠాన్ని రాష్ట్ర ప్రజలు నేర్చుకున్నారు. కేవలం కొల్లగొట్టుకోవడం అనే ఒకే ఒక్క కార్యాచరణతో ఐదేళ్లూ జగన్ పాలన సాగింది. ఇక జగన్‌ను తిట్టుకుంటూ కాలం గడపలేం. ధ్వంసమైన వ్యవస్థలకు మళ్లీ భరోసా ఇచ్చి నిలబెట్టాలి. విభజనతో బలహీనపడిన ఒక చిన్న రాష్ట్రం, తిరిగి కోలుకోవడానికి కావలసింది ఆర్థిక శక్తి. సహజ వనరులను సక్రమంగా వినియోగంలోకి తెచ్చుకుని, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చి సంపద సృష్టి జరగాలి. ఈ సవాలు సులువైనదేమీ కాదు. అయినా కూటమి పాలనలో రాష్ట్ర ప్రజల్లో ఒక ఆశ, నమ్మకం కలుగుతున్నాయి. చంద్రబాబు విజన్, కార్యదక్షత, అనుభవం, కసితో కూడుకున్న పట్టుదల.. ఇందుకు కారణం. కూటమి నాయకుల సమష్టి కృషి వల్ల మాత్రమే రాష్ట్రం నిలదొక్కుకుని నెగ్గుకు రాగలదు. జాతీయ రాజకీయాల్లో సంఖ్యాపరంగా శాసించే స్థానంలో ఉన్నా, రాష్ట్ర అభివృద్ధికి కావలసిన వనరులు సాధించుకోవడం మీదే చంద్రబాబు దృష్టి పెట్టారని అర్థమవుతోంది. సంయమనంతో, లౌక్యంతో చంద్రబాబు సాధించగలరు. కనీసం ప్రతిపక్ష నేతగా అయినా జగన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. తాను సీఎంగా ఉంటే ఇంతకన్నా మెరుగ్గా ఏమి చేయగలనో ప్రజలకు వివరించి, వారి మనసులు జగన్ గెలుచుకోవాలి గానీ, చంద్రబాబు పాలనలో ప్రతిదీ తప్పేనంటూ తన సొంత మీడియాలో అచ్చేసి వదలడమే పనిగా పెట్టుకుంటే జనం మొదట నవ్వుకుంటారు. ఆ తర్వాత చిరాకుపడతారు. చివరికి ఆయన మాటల్నీ, ఆయననూ కూడా మరిచిపోతారు.

# నిజం నిగ్గుతేల్చటంలోనూ నీతి పాటించాల్సిందే!

సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు విషయంలో గౌతమ్ అదాని అవినీతికి పాల్పడ్డారంటూ అమెరికా నుంచి వెలువడ్డ ఆరోపణలు దేశాన్ని కుదిపేశాయి. వ్యాపారవేత్తగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గౌతమ్ అదాని మీదా, అతని అనుయాయుల మీదా అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ చేపట్టిన అవినీతి ఆరోపణల దర్యాప్తు నేపథ్యంలో మన దేశంలోని సంస్థలు కూడా దర్యాప్తు చేపట్టాల్సిన అగత్యం ఏర్పడింది. తమిళనాడు, ఒరిస్సా, జమ్మూకశ్మీర్, చత్తీస్‌గడ్ రాష్ట్రాలే కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అదానీ గ్రీన్ %-% అజూర్ పవర్ గ్లోబల్ లిమిటెడ్ సంస్థలతో సోలార్ ఎనర్జీ విషయంలో సరఫరా ఒప్పందాలు చేసుకున్నాయని చెబుతున్నారు. అవినీతి ఆరోపణలు అమెరికాలోని హిండెన్‌బర్గ్ రిసెర్చి బయటపెట్టటంతో అదానీ సంస్థతో పాటు, భారతదేశ ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఇరుకున పడ్డాయి. ఈ విషయమై చర్చలూ వదంతులూ తారాస్థాయికి చేరుకున్నాయి. కానీ పరిష్కార మార్గాలను మాత్రం రాజకీయ నాయకులూ, ప్రభుత్వాలూ బయటపెట్టడం లేదు. ప్రజల వద్ద నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బును ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నాయా లేదా అన్నది ప్రజలకు ముఖ్యం. ప్రజల అవసరాల నిమిత్తం సోలార్ ఎనర్జీ కొనుగోలు చేసిన విధానంలో అవినీతి చొరబడిందన్న అంశం మరో దేశం దర్యాప్తులో బయటపడినప్పుడు ప్రజలకు తాము ఎన్నుకొన్న ప్రభుత్వాల మీద నమ్మకం పోతుంది. ఇలా ఎన్ని రకాలుగా వారి సొమ్ము వారికి కాకుండా పోతున్నదో అన్న భయంతో కూడిన అనుమానాలు పెరుగుతాయి. పార్లమెంట్ సమావేశాలు ఈ సమస్యకు పరిష్కారం చూపించాల్సింది పోయి, సమస్యలో ఒక భాగంగా మారిపోవటం దురదృష్టకరం. నిజానికి అధికారపక్షం చొరవ చూపి ఇంతటి సంచలనాత్మక విషయానికి సంబంధించిన నిజానిజాలను సభల్లో బయటపెట్టాల్సిన అవసరం ఉంది. ప్రతిపక్షాలు కూడా ఈ సమస్యకు ఒక పరిష్కార దిశగా చర్చలు కొనసాగించటానికి బదులు అధికార పక్షాన్ని ఇరుకునపెట్టాలని ప్రయత్నించటమూ దురదృష్టకరమే. సానుకూల ధోరణిలో అవగాహనతో కూడిన సంయమన దృక్పథంతో ఇరు పక్షాలూ వ్యవహరించినప్పుడే రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య మనుగడ సాధ్యపడుతుంది. ఏకపక్ష ధోరణిలో ఎవరు వ్యవహరించినా అంతిమంగా నష్టపోయేది రాజకీయ నాయకులూ, వ్యాపార సంస్థలూ కాదు %-% ప్రజలు! కొన్ని సంవత్సరాల క్రిందట రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మన దేశానికి చెందిన ఒక జర్నలిస్ట్ విదేశంలో సేకరించిన సమాచారం వల్ల బయటపడిన భోఫోర్స్ ఉదంతం దేశాన్ని కుదిపేసింది. ఆనాటి ప్రధానమంత్రి అవినీతికి పాల్పడ్డాడన్న ఆరోపణ సంచలనం కలిగించింది. ఇప్పటి అవినీతి సొమ్ముతో పోల్చుకుంటే అప్పటి సొమ్ము పరిగణనలోకి తీసుకోవాల్సినంత పెద్దదేమీ కాదు. కానీ ప్రజల డబ్బు ప్రజల డబ్బే, అవినీతి అవినీతే! జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఆనాటి ప్రభుత్వం ఒప్పుకోక తప్పలేదు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి అలాంటి ప్రక్రియ పార్లమెంటుకు అందుబాటులో ఉన్నప్పుడు మీనమేషాలు లెక్కపెట్టాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉండకూడదు. పార్లమెంటు సమావేశాలు ముగిసేలోపు ఈ విషయంలో స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అడిగే హక్కు కూడా ఉంది. ప్రభుత్వానికి జవాబివ్వాల్సిన బాధ్యత ఉంది. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వ మార్గంలోకి నెట్టేయకూడదు! మార్కెట్ షేర్ల ధరలను మానిప్యులేట్ చేయటంతో పాటు, జరిగిన ఒప్పందాలను, ఫండ్స్‌ను లాభసాటిగా వ్యాపారంలో తిప్పిన తీరును అదాని సంస్థ బయటపెట్టటానికి ఇబ్బంది పడటంతో ఈ వ్యవహారం ఇంత జటిలంగా మారింది. నిఘా సంస్థలు కానీ ప్రభుత్వాలకు సంబంధించిన రెగ్యులేటరీ సంస్థలు కానీ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును ప్రభుత్వాలు పట్టించుకోకపోవటంతో ఇప్పుడు మీడియాతో పాటు ప్రతిపక్షాలు ప్రభుత్వం మీద %-% అదానీ సంస్థ మీద విమర్శ బాణాలు ఎక్కుపెట్టాయి. ఎక్కుపెట్టిన బాణం ఎవరికి తగులుతుందో అన్నది కాదు సమస్య, తప్పుచేసిన వారికి శిక్ష పడాలా లేదా అన్నదే సమస్య. నష్టపోతున్న ప్రజాధనాన్ని ప్రభుత్వాలు రాబట్టుకోలేవా అన్న ప్రశ్నకు జవాబు కోసమే ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించక తప్పదు. గౌతమ్ అదాని కేంద్రంలోని ప్రముఖులకు ఇష్టుడు అన్న అపవాదును తొలగించుకోక తప్పదు. రాష్ట్రాల ఒప్పందాలతో మాకు సంబంధం లేదు అన్నట్లు తప్పించుకొనే ధోరణి ఎంత మాత్రం సమంజసం కాదు. వారి ఏలుబడిలో ఉన్న రెండు మూడు రాష్ట్రాలు కూడా ఈ ఆరోపణలను ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకూ ఇప్పటి కూటమి ప్రభుత్వం ఈ ఆరోపణల వెనక నిజాలను తమ సంస్థల ద్వారా దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని చెబుతున్నది. ఒప్పందాల పత్రాలూ %-% నిర్ణయాలూ %-% ఫైళ్లతో పాటు అప్పటి అధికార వర్గంపై దృష్టి పెడితే నిజాలు ఇట్టే తెలుస్తాయి. ఒప్పందం రద్దు వల్ల నష్టపరిహారంగా మరింత సొమ్ము ఇవ్వాల్సి వస్తుందన్న వాదన సమంజసం కాదు. మొత్తం పెట్టుబడులూ ఒప్పందాలూ అవినీతిమయం అన్న ఆరోపణల నేపథ్యంలో న్యాయస్థానంలో నిజాలు నిరూపణ అయితే నేరస్థులతో ఆ అవినీతి సొమ్మును కక్కించవచ్చు. ప్రజలకు నష్టం కలగొచ్చు అన్న సాకుతో నైతిక ధర్మానికి తిలోదకాలు ఇవ్వటానికి ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వం కూడా విమర్శలకు గురికావలసి వస్తుంది. రాజకీయాలు అవసరమే కానీ నైతికతను పణంగా పెట్టి రాజకీయం చేయటాన్ని ప్రజాస్వామ్యం హర్షించదు. అదానీ వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించక తప్పదు. గౌతమ్ అదాని కేంద్రంలోని ప్రముఖులకు ఇష్టుడు అన్న అపవాదును తొలగించుకోక తప్పదు. రాష్ట్రాల ఒప్పందాలతో మాకు సంబంధం లేదు అన్నట్లు తప్పించుకొనే ధోరణి ఎంతమాత్రం సమంజసం కాదు. వారి ఏలుబడిలో ఉన్న రెండు మూడు రాష్ట్రాలు కూడా ఈ ఆరోపణలను ఎదుర్కొంటున్నాయి.

# పాఠ్యాంశంగా మళ్లీ అమరావతి



మన దేశ రాజధాని ఢిల్లీ మహానగర చరిత్ర, అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌ల చరిత్రలను పాఠ్యగ్రంథాల ద్వారా నేటి తరానికి తెలియజేస్తున్నారు. అలాగే ఇతర రాష్ట్రాల రాజధానుల చరిత్రలకు ఏ మాత్రం తీసిపోని ఘనమైన చరిత్ర అమరావతిది. తెలుగు రాజులైన శాతవాహనుల రాజధాని ధాన్యకటకం. శాతవాహనులు రాజధానిని ఎంతగానో అభివృద్ధి చేశారు. దీనినే ధరణికోట అని పిలిచేవారు. కాలక్రమంలో అమరావతిగా స్థిరపడింది. శ్రీకృష్ణదేవరాయలు తమ విజయయాత్రలోను, క్రీ.పూ.5వ శతాబ్దిలో గౌతమబుద్ధుడు ఈ ప్రదేశాన్ని సందర్శించారు. అల్లంత దూరాన మబ్బుల్ని తాకుతున్న గాలిగోపురం. ఆ వెనుక సూర్యకిరణాల పలకరింపునకు మెరుస్తున్న బంగారుపూత అమరేశ్వరాలయం శిఖరం. ఎత్తయిన ఆ శిఖరానికి చుట్టూతా ఎన్నో ఆలయాలు. ఎన్నెన్నో శిఖరాలు. తూర్పున వైకుంఠపురం కొండ, దక్షిణాన పాడుబడ్డ బౌద్ధస్థూపాలు, పడమట శాతవాహనుల రాజధాని ధాన్యకటకం, ఉత్తరాన ఆ స్థూపాల్ని, ఆ ఊరిని వడ్డాణంలా చుట్టి గలగల పారుతున్న కృష్ణానది. అద్గది అమరావతి. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం రాజధానిగా అమరావతిని ఎంపికచేసి, ఎంతో అద్వితీయమైన చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్రను నేటి తరానికి తెలియజేయాలనే సత్సంకల్పంతో పదవ తరగతి తెలుగు వాచకంలో 'అమరావతి' శీర్షికతో పాఠాన్ని ఎంపికజేసి బోధింపజేశారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా రాజధాని అమరావతితో ఆడుకుంది. దీంతో పాటు పదవ తరగతి పాఠ్యాంశంగా ఉన్న అమరావతిని కూడా తొలగించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరింది. అవిభాజ్య రాష్ట్రంలో హైదరాబాద్‌ను ప్రపంచశ్రేణి మహానగరంగా తీర్చిదిద్దిన విశేష అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రులు గర్వపడే విధంగా 'అమరావతి' పాఠ్యాంశాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి.

# వీరభద్ర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా కొర్ను రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



మహబూబాద్ రూరల్ కురవి మండలం (తెలంగాణ సేన) డిసెంబర్ 13 మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం,ఆలయ,మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేయించారు.సభ్యులు,అందరు ప్రతిజ్ఞ చేశారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్ను,ఎన్నుకున్నారు.అనంతరం ఆలయ చైర్మన్ గా దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాఆశీర్వాదాలతో దేవస్థానం,కార్యనిర్వాహణాధికారి,సత్యనారాయణ, ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి, చెందిన,కొర్ను,రవీందర్, రెడ్డి,చైర్మన్ ,గా, బాధ్యతలు స్వీకరించారు. అనంతరం,కుటుంబ, సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల, కాంగ్రెస్, పార్టీ,అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,చందు నాగన్న,నజీర్, ఇరుగు వెంకన్న,ఉపేందర్, కొర్ను కృష్ణారెడ్డి, నూకల మల్లయ్య,దిలీప్,జనార్ధన్,మాజీ,జెడ్పీటీసీ,బండి,వెంకటరెడ్డి,బండి శ్రీను,గుండ్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,తదితరులు ఘనంగా సత్కరించారు.

# టి.పి.ఎఫ్ ద్వితీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

ఆలేరు, తెలంగాణ సేన న్యూస్ : తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోత్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిఎఫ్ జిల్లా కో,కన్వీనర్ కావాలి యాదయ్య, హైదరాబాదు జిల్లా కో కన్వీనర్ రాంబాబు మాట్లాడుతూ, కామ్రేడ్ బెల్లి లలిత ఆశయసాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సందర్భంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమ శక్తులను ఏకం చేసి ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృషిచేసిందని రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఈ పదిహేను ఏళ్ళ ప్రయాణంలో అనేక త్యాగాలు చేసి ప్రజల ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం పోరాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ద్వితీయ మహాసభలను డిసెంబర్ 14న భువనగిరిలో జరుపుకుంటున్న వేల ఈ సభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, పీడిత ప్రజలు అరవై ఏళ్లుగా నిజాం పాలనకు వ్యతిరేకంగా, ఆంధ్ర వలస దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు మరోసారి దోపిడీ దొంగల పాలయ్యిందని ఏ హక్కుల కోసమైతే పోరాడామో అందుకు భిన్నంగా మరింత దోపిడీకి గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తెలంగాణ ఉద్యమాన్ని సెంటిమెంట్ ను అడ్డుపెట్టుకుని అధికారం పొందిన కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనంతా నిరంకుశ దోపిడీ పాలనే కొనసాగిందని అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసి ప్రశ్నించి పోరాడే ప్రజల హక్కులను కాలరాసిందని భారీ ప్రాజెక్టులు అబివృద్ధి పేర ప్రజలను విస్థాపనకు గరిచేసి కాంట్రాక్టు టెండర్లతో పెట్టుబడిదారులతో చేతులు కలిపి వేలకోట్ల రూపాయలు దోచుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చెసిందని అందుకే ప్రజల చేతిలో ఓటమిపాలైందని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుంది ఎన్నికల్లో ఏడవ గ్యారంటీగా హామీ ఇచిన ప్రజాస్వామిక హక్కు ను కాలరాసి ప్రజలపై అక్రమ కేసులు పెడుతుంది ప్రజల మౌలిక సమస్యలను పక్కన పెట్టి అబివృద్ధి పేర ప్రజా వ్యతిరేక పాలనే నడుపుతుందని అంతిమంగా ఎన్నికల్లో గెలిచిన ఏ పార్టీ అయినా అవే దోపిడీ విదానాలు కొనసాగిస్తున్నయి అందుకు వ్యతిరేకంగా ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికై ప్రజల ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు నిరంతరం ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక ఆదిపత్య ఫాసిస్టు దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందని ఈ సందర్భంలో ప్రజల ప్రజాస్వామిక వాదులు తెలంగాణ ప్రజా ఫ్రంట్ తో కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు బోళ్ల హనుమంతు. తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**– ఎమ్మెల్యే వేముల వీరేశం**



నకిరేకల్: సీఎం సహాయ నిధి బడుగు బలహీన వర్గాల ప్రజల కు ఒక వరమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ఈ సందర్భంగా శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన మాచర్ల శ్రీధర్ కు మంజూరైనా 60 వేల రూపాయల విలువగల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు ను ఎమ్మెల్యే వీరేశం బాధిత కుటుంబానికి అందజేశారు. సీఎం సహాయనిధి పేద లకు ఒక వరమని,దీని తో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి ,శాలిగౌరారం మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు బోడ అరుణ్ ,షేక్ జహంగీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారూ

# సువార్త ఉజ్జీవ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే వేముల వీరేశం**



నకిరేకల్, తెలంగాణ సేన న్యూస్: నకిరేకల్ పట్టణంలో ఎస్ ఎఫ్ గార్డెన్ లో 9,10,11 జనవరి 2025 న సువార్త ఉజ్జీవ మహాసభలను విజయవంతం చేయాలని రూపొందించిన వాల్ పోస్టర్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందన్నారు . క్రైస్తవులు నిర్వహించుకునే ఉజ్జీవ మహాసభలు విజయవంతం కావాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ దాసరి వీరార్జున్ రెడ్డి, నర్సింగ్ ఎల్లయ్య, నకిరేకల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ వేముల హానోకు,పాస్టర్ దాసరి జానయ్య,పాస్టర్ ఎన్ ప్రభుదాసు, పాస్టర్ వేముల లాజరు,గ్రేసీ ఇవాంజికల్ మినిస్ట్రీస్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 13: కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయ మాజీ పాలకమండలి సభ్యుడు నరేష్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాంగ్రెస్ నాయకుడు నరేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం నరేష్ తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి శుక్రవారం తిరుపతి కి బయలుదేరి వెళ్లారు. ఈ నెల 14 వ (శనివారం) తన పుట్టినరోజు వేడుకలు తిరుపతిలో వెంకటేశ్వర స్వామివారి దర్శనం అనంతరం నిర్వహించనున్నట్లు నరేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి బాలరాజ్ ,రఫీ క్యు, సమీర్, నరేష్, శ్రీను ముదిరాజ్, జహంగీర్, కిషన్, వేణుగోపాల్ ,సాయి కృష్ణ ముదిరాజ్, యాదగిరి, రెండవ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ యూసుఫ్ బీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ రెడ్డి మరణం చాలా బాధాకరం.... మల్లేపల్లి ఆదిరెడ్డి

నల్లగొండ, డిసెంబర్ 13, తెలంగాణ సేన న్యూస్: నల్లగొండ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ఏ. గణేష్ రెడ్డి అకాల మరణం చాలా బాధాకరమని ఐ ఏ ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి అన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న గణేష్ రెడ్డి ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలన్న లక్ష్యంతో న్యాయాధికారులతో, సహచర న్యాయవాదులతో, సిబ్బందితో సన్నిహితంగా మెలిగే వారని వారి మృతి తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి మృతికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఐ ఏ ఎల్ సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, జి జవహర్లాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, గుర్ర వెంకటరెడ్డి, ఆవుల ప్రేమ్ సుందర్, నిమ్మల భీమార్జున్ రెడ్డి, బరిగల వెంకటేష్, బరిగెల నగేష్, నరసింహారావు తదితరులు ఉన్నారు

# గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి




నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి వరంగల్ జిల్లా ఖానాపూరం మండలంలోని వేపచెట్టుతండా శివారు కోమటిపల్లి తండాకు చెందిన ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ గురువారం చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 13 సంవత్సరాలుగా ఆర్మీ ఉద్యోగం చేస్తున్న రమేష్ మరణంతో తండా వాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు తనిఖీలు నిర్వహించిన తహసిల్దార్



కొత్తగూడ తెలంగాణ సేన వరి కొనుగోలు కేంద్రాలు తనఖి చేయుచున్న సమయములో వరి కొనుగోలు కేంద్రం గాందినగర్ నందు ప్రవేట్ వ్యాపారులకు సబంధించిన కాంటాలు ( 20 లు మరియు కా%శీ%టాల కొరకు ఉపయోగించు వస్తువుల) విషయమై విచారించాగా ప్రవేట్ వ్యాపారము చేయుచున్న వ్యక్తికి సంబందించినదిగా తెలియపర్చినారు. అక్కడ ఉండబడిన తూనికలు– కొలతల వస్తువులను సిజ్ చేస్తూ పై అధికారులకు నివేదిక సమర్పిచడం జరుగుతుంది. కొత్తగూడ మండలములో ఎవరైన ప్రభుత్వ నిబందనలను అతిక్రమించిన ప్రవేట్ వ్యాపారులపై తగు చర్యలు తిసుకోబడునని స్థానిక తహసిల్దార్ హెచ్చరించారు

# అల్లు అర్జున్ అరెస్ట్ హేయమైన చర్య - ఇంద్ర గౌడ్



గజ్వేల్, తెలంగాణ సేన న్యూస్ : ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ అరెస్ట్ హేయమైన చర్య అని ఇంద్ర గౌడ్ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో నేషనల్ నవ క్రాంతి పార్టీ రాష్ట్ర నాయకుడు సిలివేరి ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ అరెస్టు చేయడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన పక్కనపెట్టి, ప్రజల దృష్టి మరల్చే విధంగా అల్లు అర్జున్ అరెస్టు చేయడం బాధాకరమని, రేవంత్ సర్కార్ ఏడాది పాలనలో ఏ ఒక్క సంక్షేమ పాలన చేయకుండా, ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదీస్తుందని, ఎన్నికల హామీలు ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మిగతా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, మహిళలకు ప్రతినెల 2500 ఇస్తానని, వృద్ధులకు పింఛన్ 4000 ఇస్తానని, రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తానని ఇలా ఎన్నో హామీలు ఇచ్చి గద్దే ఎక్కిన రేవంత్ సర్కార్, ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ, ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మను తీసివేసి, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్న రేవంత్ సర్కార్, ఇప్పటికైనా ప్రజా సంక్షేమ పాలనపై దృష్టి సారించి ప్రజల మెప్పు పొందాలని అన్నారు

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 13: కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయ మాజీ పాలకమండలి సభ్యుడు నరేష్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాంగ్రెస్ నాయకుడు నరేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం నరేష్ తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి శుక్రవారం తిరుపతి కి బయలుదేరి వెళ్లారు. ఈ నెల 14 వ (శనివారం) తన పుట్టినరోజు వేడుకలు తిరుపతిలో వెంకటేశ్వర స్వామివారి దర్శనం అనంతరం నిర్వహించనున్నట్లు నరేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి బాలరాజ్ ,రఫీ క్యు, సమీర్, నరేష్, శ్రీను ముదిరాజ్, జహంగీర్, కిషన్, వేణుగోపాల్ ,సాయి కృష్ణ ముదిరాజ్, యాదగిరి, రెండవ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ యూసుఫ్ బీ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయం లో 30 వ మహా అన్నదానం



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన 13 డిసెంబర్ 2024 శుక్రవారం రోజున శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు నైవేద్య వితరణ దాతలుపాలడుగుల పూర్ణచందర్ శ్రీలత జన్మదిన సందర్భం వేములపల్లి మాధవి సంతోష్ కుమార్ దంపతుల కూతురు శ్రీహిత జన్మదినం నర్సంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ కాకతీయ గురుకులం రుద్రగూడెం కమలాకర్ రావు, మల్లంపాటి సుప్రియ వంశీకృష్ణ దంపతుల కుమారుడు దాత్రిక్ కేతిడి భర్గవి అశోక్ రెడ్డి జాతోత్ మీనాక్షి మంజులాల్ పశువుల డాక్టర్ చెన్నారావుపేట సమ్మెట నిహారిక శ్రీకాంత్ మోతి నర్మదా సత్యనారాయణ రెడ్డి బెంద్రం విజయ హరీష్ రెడ్డి గోదావరిఖని చాపల శ్రీనివాస్ సుమలత పరిష హిమగిరి కంచు రవి మంజుల శశి ప్రీతం జన్మదినంలు అర్చకులు ఫ్రాన్స్ పూజ నిర్వహణలో పూజా నిర్వహణలో ఆలయం అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ నుండి నూతన వస్త్రాలు ధరించి శిరస్సుపై స్వామివారి నైవేద్యం తీసుకురాగా 18 మెట్ల పై జ్యోతి లు వెలిగిస్తూస్వామివారికి నైవేద్యంగా సమర్పించగా శరణు ఘోషలతో మాలదర స్వాములకు భక్తులకి మహా ప్రసాద నైవేద్యం వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య, బండారి పల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ పిన్న రామనాథం దొడ్డ వేణు మల్యాల రాజు శ్రీరాముల శంకరయ్య, ఆలయ కమిటీ బృందం గురుస్వాములు అర్చకులు గుమస్తా దేశి రాము,శ్రీధర్ మద్రి రాజు దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మాలదర స్వాములు పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు

# కార్మికుల కూలి రేట్ల వేతనాల ఒప్పందం



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన వరంగల్ జిల్లాలో గతంలో యజమానులతో చేసుకున్న హమాలి తదితర కార్మికుల కూలీరెట్ల, వేతనాల ఒప్పందం డిసెంబర్ 21వ తేదీతో ముగుస్తున్నందున,ఈ రోజు మిల్ అండ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు న్యూ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపైన 50% హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని, 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులు పనిచేయుచున్న పరిశ్రమలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతికి షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి, పని భద్రత కల్పించి, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్ తో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గంధం నరేందర్ కి. ప్రధాన కార్యదర్శి శ్రీ సింగిరికొండ మాధవ శంకర్ కి, అలాగే ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ దోమకుంట్ల సురేష్ కి, ఐరన్ షాప్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ బూర అశోక్ కి, నర్సంపేట మార్కెట్ కమిటీ సెక్రటరీ సూపర్వైజర్ గారికి వివిధ సమస్యలతో కూడిన డిమాండ్స్ తో నోటీసు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, భూమా అశోక్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లన్న, జిల్లా నాయకులు మెరుగు జనార్ధన్, మంద మల్లయ్య, ఇప్ప బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 14న సంక్షేమ హాస్టల్ డైట్ ఛార్జిలు పెంచిన సందర్భంగా పండుగ వాతావరణంగా సమావేశం నిర్వహించాలి



గంగారం తెలంగాణ సేన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాంతో...గంగారం మండలం లోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్సియల్, కెజిబివి పాఠశాలలల్లో నూతనంగా డైట్ ఛార్జి పెంచిన సందర్భంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని గంగారం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు అన్నారు. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా పండుగ నిర్వహించే కార్యక్రమనికి విద్యార్థుల తల్లి దండ్రులకు పోష్టికహారంపై పండుగ వాతావరణంలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని, ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలసి భోజనం చేస్తారని అందుకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులకు, ప్రజాప్రతినిధులకు ప్రధానోపాధ్యాయులు ముందస్తు ఆహ్వానాలు పంపాలని మాజీ ఎంపీపీ తెలిపారు. నాణ్యమైనా ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. నెలకు ఒకరికి 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు రూపాయలు 950/– నుండి 1330/– వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు రూపాయలు 1100/– నుండి 1540/– వరకు 40శాతం డైట్ ఛార్జి లు, కాస్మోటిక్ చార్జీలు భారీగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన సందర్భంగా రేపు అన్ని ఆశ్రమ పాఠశాలలో పండుగ వాతావరణంలా సమావేశంలు నిర్వహించాలని, డిప్యూటీ వార్డెన్ లు , ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొనాలని ఈ సందర్భంగా గంగారం మాజీ ఎంపీపీ కోరినారు.

# కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలి



హైదరాబాద్, తెలంగాణ సేన : కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేవలం కాజీపేట వాసుల కల మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమని, దాన్ని సాకారం చేయడంలో కేంద్రం ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ఎంపీలతో కలిసి సీఎంగారు అశ్వనీ వైష్ణవ్ ని కలిశారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటును పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించిందని గుర్తుచేస్తూ ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని చెప్పారు. అలాగే, వికారాబాద్ – కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని, తద్వారా ఇరు ప్రాంతాల మధ్య రావాణాకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని చెప్పారు. ఆ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూల వెనుకబడిన పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలన్నీ సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉంటుందని వివరించారు. కల్వకుర్తి–మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు–కందుకూరు–దేవరకొండ–చలకుర్తి–తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల–డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. డోర్నకల్–మిర్యాలగూడ (పాపటపల్లి–జాన్ పహాడ్), డోర్నకల్–గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, సురేష్ శేట్కర్ , పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి , గడ్డం వంశీ , కడియం కావ్య , రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్ , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , మాజీ ఎంపీ హన్మంతరావు ఉన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి: డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం

భువనగిరి పట్టణంలో సమద్ నూతనంగా ఏర్పాటు చేసిన ఛాయి చస్కా టీ స్టాల్ ప్రారంభోత్సవంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం దీర్ఘకాలిక సమస్యకు తాత్కలిక పరిష్కారం లాంటిది యువత స్వయం శక్తితో ఎదగాలని, వ్యాపార రంగంలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు వహీద్, షోయబ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ రెడ్డి మరణం చాలా బాధాకరం

**– మల్లేపల్లి ఆదిరెడ్డి**

నల్లగొండ, డిసెంబర్ 13, తెలంగాణ సేన న్యూస్: నల్లగొండ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ఏ గణేష్ రెడ్డి అకాల మరణం చాలా బాధాకరమని ఐ ఏ ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి అన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న గణేష్ రెడ్డి ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలన్న లక్ష్యంతో న్యాయాధికారులతో, సహచర న్యాయవాదులతో, సిబ్బందితో సన్నిహితంగా మెలిగే వారని వారి మృతి తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి మృతికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఐ ఏ ఎల్ సీనియర్ నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, జె జవహర్లాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, గుర్ర వెంకటరెడ్డి, ఆవుల ప్రేమ్ సుందర్, నిమ్మల భీమార్జున్ రెడ్డి, బరిగెల వెంకటేష్, బరిగెల నగేష్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా కొర్నె రవీందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం



మహబూబాబాద్ రూరల్ కురవి మండలం (తెలంగాణ సేన) డిసెంబర్ 13 మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శుక్రవారం,ఆలయ,మండలం కొత్తగూడెం గ్రామపంచాయితీ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.నమత నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేయించారు.సభ్యులు,అందరు ప్రతిజ్ఞ చేశారు. సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ చైర్మన్గా,ఎన్నుకున్నారు.అనంతరం ఆలయ చైర్మన్ గా దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాశీర్వాదాలతో దేవస్థానం, కార్యనిర్వాహణాధికారి, సత్యనారాయణ,ఆధ్వర్యంలో కురవి మండలం నెరడ గ్రామానికి, చెందిన, కొర్నె, రవీందర్,రెడ్డి, చైర్మన్, గా, బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, కుటుంబ,సభ్యులు,బంధుమిత్రులు, స్నేహితులు ,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల, కాంగ్రెస్,పార్టీ, అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,వండు నాగన్న,నకిరే, ఇరుగు వెంకన్న,ఉ పేందర్, కొర్నె కృష్ణారెడ్డి,నూకల మల్లయ్య, దిలీప్,జనార్ధన్, మాజీ, జెడ్పీటీసీ,బండి, వెంకటరెడ్డి,బండి శ్రీను,గుండ్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,తదితరులు ఘనంగా సత్కరించారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సీడీపీ నిధుల నుండి బీసీ (కురుమ) సంఘం భవనం శంకుస్థాపన



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 13 :– తెలంగాణ సేన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సిడిపి నిధుల ద్వారా బీసీ కమ్యూనిటీ హాల్ (కురుమ) భవన నిర్మాణ ఏర్పాటు లో భాగంగా శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కురుమ కులస్తుల కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి కురుమ సంఘం భవనానికి నిధులు కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, ఓబీసి మండల చైర్మన్ గణం అంజయ్య, ఐఎన్టియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి, పెద్ద కురుమ గణం సత్తయ్య, కురుమ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మ కురుమ, రాచకొండ జంగయ్య, వల్లూరి గాలయ్య, చెరుపల్లి బీరయ్య, కోదూరి గాలయ్య, బర్ల నర్సింహ, కందుల నర్సింహ్మ, కోదూరి నర్సింహ్మ, పెదగొళ్ల దాసరి గలయ్య, గుత్తి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18వ తేదీన యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్...

**– ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్..**



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 13: యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కమిటీ, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చెర్చెస్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన 46 గ్రేటర్ హైదరాబాద్ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్ పర్సన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జీ.డీ. అరుణ తెలిపారు. శుక్రవారం సెయింట్ మేరీస్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి స్టీవా గేబెల్, కో చైర్మన్ రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఏసుదాసు, వైస్ చైర్మన్ రాబర్ట్ సూర్య ప్రకాష్ లు మాట్లాడారు. ఎస్పీ రోడ్ లోని నెక్లెస్ కళాశాల మైదానంలో సాయంత్రపై ఐదు గంటల నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఆయనతోపాటు పలువురు మంత్రులు, కార్డినల్ పూల ఆంథోనీ, సిఎస్ఐ డిప్యూటీ మాడరేటర్ రూబెన్ మార్క్, బిషప్ ఎంఏ డేనియల్, పాస్టర్ పురుషోత్తం తదితర ప్రముఖులతోపాటు అన్ని సంఘాలకు చెందిన బిషప్ లు, పాస్టర్లు, సుమారు 20వేల మంది క్రైస్తవు ఈ వేడుకల్లో పాల్గొన్నట్లు చెప్పారు. బైబిల్ క్విజ్ లతోపాటు క్రీస్తు జననం సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ సిల్వెస్టర్, జాషువా, థామస్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి వచ్చిన ఎలక్షన్ మెటీరియల్ అన్ లోడ్ చేయుటకు గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని రాత్రి సమయంలో విధులు నిర్వహించిన సంఘటన







మహబూబాబాద్ టౌన్ (తెలంగాణ సేన) డిసెంబర్ 13 వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయ ఉద్యోగులు జిపి మల్టీపర్పస్ వర్కర్స్ మహిళా ఉద్యోగులను రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో హైదరాబాదు నుండి వచ్చిన ఎలక్షన్ కు సంబంధించిన మెటీరియల్ ను దిగుమతి చేయించడం జిల్లా మహిళా ఉద్యోగులు తీవ్ర చర్చ జరుగుతుంది.గత కొద్దిరోజుల క్రితం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో వివిధ శాఖల ఉద్యోగులు తమ విధులను ఎంతో ఓర్పు సహనంతో విధులు నిర్వహించిన సంఘటన విధితమే కానీ కొందరి అధికారుల దుర్బుద్ధి దురాహంకార నైజంతో గతం సామెత లాగా సొమ్ము ఒకటి తీసుకోకడిది అన్నట్లు గతంలో ఎందరో మహిళా ఉద్యోగులు ఎన్నో రాత్రులు నిద్ర ఆహారాలు మాని విధులు నిర్వహిస్తే, కొంతమంది అధికారులు అప్పనంగా సొమ్మును కాజ్ చేసినట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి.కాని నేటి వరకు కొంతమంది అధికారులు లక్షల రూపాయలు కాజేశారు. అయ్యా మాకు ఇంతవరకు రాలేదని చిరు ఉద్యోగులు ఆదినప్పటికీ తమకు కమిషన్ ఇచ్చిన వారికి మాత్రమే కొంతమంది ఆయా కార్యాలయాల సూపరిండెంట్లు తమ పేర్లు రాసుకొని కాజేసినట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి.జిల్లా ఉన్నతాధికారులు మహిళ ఉద్యోగ సిబ్బందిని రాత్రి సమయాల్లో ఇలా అమాలి కూలీలు చేయవలసిన పనులను వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ లను ఈ రాత్రి కలెక్టర్ కార్యాలయానికి పిలిపించుకొని ఎలక్షన్ సామాగ్రి దింపించడంతో ఉద్యోగ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది.ఈ తతంగంపై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే.

## డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలి

- డి ఎం జె యూ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ,డీపీఆర్ ఓ కు వినతి పత్రం
- డి ఎం జె యూ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దు అశోక్



మహబూబాబాద్, తెలంగాణ సేన(డిసెంబర్ 13): డిజిటల్ మీడియా జర్నలిస్టుల కు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దు అశోక్ అన్నారు. శుక్రవారం డి ఎం జె యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దు అశోక్ మాట్లాడుతూ... డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని ఆవేదన చెందారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని గుర్తు చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ పనిచేస్తుందన్నారు. ఐక్యత, ఆచరణ నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల లో డిజిటల్ మీడియా ముందుకు పోతుందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. పైన తెలిపిన, తదితర డిమాండ్ ల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ కృషి చేస్తుందని, సమస్యలని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం జె యూ జిల్లా నాయకులు కల్లూరు ప్రభాకర్, పోరండ్ల లక్ష్మయ్య, బండారి పవన్, మాదాసి మహేష్, నక్క హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా నాట్యమండలి వీధి నాటకోత్సవాల సిడి ఆవిష్కరణ చేసిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్ డిసెంబర్ 13 :– తెలంగాణ సేన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు దొరవారి ఇంటి దగ్గర ప్రజా నాట్యమండలి వీధి నాటకోత్సవాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా పాటల సిడిని ఆవిష్కరించారు. తదనంతరం వారు మాట్లాడుతూ. పాటలకు ఉన్న శక్తి అమోఘమైనది కార్మికుల, కర్షకుల కోసం పాటల ద్వారా వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతున్నది. ప్రజలలో చైతన్యవంతం తీసుకొచ్చేందుకు పాటలు ఎంతగానో దోహదపడతాయని రోజు రోజుకి వీధి నాటకాలు అంతరించిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం వీధి నాటకాలను గుర్తించి గ్రామీణ కళలను ప్రోత్సాహించాలి అదేవిధంగా పాటకు ఉన్నంత శక్తి మరి దేనికి లేదు ప్రజల్లో సామాజిక స్పృహ కల్పించేందుకు పాటలు చిత్రీకరణ జరుగుతోంది. గాయకుడు సదానందం పాడిన పాట అందర్నీ ఆకర్షింప చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జహంగీర్, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, పార్టీ నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గోశిక కరుణాకర్, ఎండి పాషా, బండారి నర్సింహ్మ, అవ్వారు గోవర్ధన్, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, అవ్వారు రామేశ్వరి, డాక్టర్ శ్వేతా ప్రియాంక, మరియు సిపిఎం పార్టీ ప్రతినిధులు ప్రజా నాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దగోని మౌనిక గారికి ఘనంగా సన్మానం



చౌటుప్పల్ మండలం: డిసెంబర్ 13 యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ గారిని ఈరోజు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని జెబీఎం ఒకేషనల్ కళాశాల లో అభినందించి, సన్మానం చేయడం జరిగింది. జెబీఎం కళాశాల కరస్పాండెంట్ గంగాపురం జంగయ్య గౌడ్, ప్రిన్సిపల్ గంగాపురం నిర్మల లెక్చరర్స్ సన, రంజిత్ కుమార్, మాధవి, కృష్ణవేణి, అంజయ్య, శ్రీనివాస్ రావు మరియు విద్యార్థులు అలేఖ్య, సుకన్య, అనూష, స్వాతి, శిరీష, మాధురి, ప్రేమలత, రమ్య ,ఉదయశ్రీ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియాను గుర్తించాలి



కరీంనగర్, తెలంగాణ సేన న్యూస్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజంను ఫోర్త్ ఎస్టేట్గా పిలుస్తారని ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాకు ధీటుగా డిజిటల్ మీడియా వచ్చేసిందని గతంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులము అయినా మేము డిజిటల్ మీడియాలోకి వచ్చి ఇండిపెండెంట్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని, అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (%డిఎంజేయు%) పనిచేస్తుందని ఐక్యత, ఆచరణ నినాదంతో పనిచేస్తున్నామని, కావున డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలని, డిజిటల్ మీడియా జర్నలిస్టు పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ ల సాధనకోసం డి ఎం జే యూ కృషి చేస్తుందని, డిజిటల్ మీడియా జర్నలిస్టు ల సమస్యలని వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు డి ఎం జే యూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము గణేష్ జిల్లా కలెక్టర్ కు మరియు డీపీఆర్ఓ లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము గణేష్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలి



సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉష్మశ్రీ ఎం కోర్టు ఆవరణలో జరిగే నేషనల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలనిమండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్ కోఆర్డినేషన్ మీటింగ్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉష్మశ్రీ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీషలు మాట్లాడుతూ రేపు భారత దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్ లో వివిధ రకాలైన కేసులు బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, క్రిమినల్ ,సివిల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ప్రీ లిటిగేషన్ ,అనేక రకాల కేసులను రేపు లోకదాల త్ ద్వారా ప్రజలు, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, పోలీస్, డిపార్ట్మెంట్ లు ప్రజలలో వచ్చే లిటిగేషన్స్ తగ్గించేందుకు కృషి చేయాలని వారు కోరారు దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ లోక్ అదాలత్ కు పెద్ద సంఖ్యలో హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మల్లయ్య ,లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, కోర్టు సూపరిండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ మెట్రో తీరే వేరయా!

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మెట్రో రెండోదశలో భాగంగా చేపట్టనున్న ఎయిర్పోర్ట్ కారిడార్.. విభిన్నంగా ఉండనుంది, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కోచ్ ల డిజైన్ ఉంటుందని, లగేజీ కోసం ప్రత్యేక రాక్ లు, ఎస్కలేటర్లు, స్పైరల్ వంటి సదుపాయాలు ఉంటాయని హైదరాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్), హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. నగరం నలుమూలల నుంచి ఎయిర్పోర్టుకు సులువైన, చవకైన రవాణా కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ మేరకు ఇండిపెండెంట్ కారిడార్గా ఎయిర్పోర్ట్ కారిడార్ను తీర్చిదిద్దుతామన్నారు. 36.8 కి.మీ.లు ఉన్న ఈ మార్గంలో 1.5 కి.మీ.లు అండర్గ్రౌండ్ మెట్రో ఉంటుందన్నారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఎన్వీఎస్ రెడ్డి రెండోదశ మెట్రోకు సంబంధించి పలు వివరాలు వెల్లడించారు. మెట్రో రెండో దశలో స్వదేశీ కోచ్ లు ఉం టాయని, 'మేకిన్ ఇండియా' పథకంలో భాగంగా 80% వరకు దేశీయ ఉత్పత్తులనే తీసుకుంటున్నామని వెల్లడించారు. ఐదు కొత్త కారిడార్లకు సంబంధించిన డీపీఆర్లు(ప్రాజెక్టు రిపోర్టు)ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని, నెల క్రితమే కేంద్రానికి సమర్పించామని... వచ్చే ఏడాది మార్చిలోపు డీపీఆర్లకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే అన్ని కారిడార్ల పనులను ఒకేసారి ప్రారంభించి 2028లోపు పూర్తి చేస్తామన్నారు. ఇంటర్వ్యూ పూర్తివివరాలు...

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మహత్యలు నివారించటం కోసం అవగాహన సదస్సు



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 13:– తెలంగాణ సేన యాదాద్రి భువనగిరి జిల్లా లో సంస్థాన్ నారాయణపురం మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యార్థుల ఆత్మహత్యలను నివారించటం కోసం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం ప్రిన్సిపాల్ బి. మహేశ్వరి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ప్రీతి స్వరూప్, హెచ్.ఈ.ఓ. ఇస్తారి పాల్గొని మాట్లాడుతూ. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి మీరు పడే పదే వత్తిడికి గురి కావద్దు మీకు ఉన్న మానసిక సమస్యల నివారణకు టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా నివృత్తి చేసుకొని జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్టూడెంట్ కౌన్సిలర్లు మంగ్య నాయక్, మాధవి మరియు ఎన్. ఎస్.ఎస్. అధికారులు ఉప్పల ముత్యాలు, కాలేజ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి



మంథని, తెలంగాణ సేన న్యూస్ డిజిటల్ మీడియాకు చట్ట బద్ధత కల్పించాలని మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిఏ ఆకుల చంద్రశేఖర్ స్వామి కు డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు దేవేందర్,సహాయ కార్యదర్శి తాటి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# జైలు.. బెయిలు..

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో అరెస్టైన నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో కేసును కొట్టేయాలంటూ అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం అల్లు అర్జున్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ తక్షమే బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తి ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని అల్లు అర్జున్ తరపున న్యాయవాది కోరగా.. కేసుపై సోమవారం విచారణ జరపాలని, అత్యవసర విచారణ అవసరం లేదని ప్రభుత్వ తరపు న్యాయవాది వాదించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదావేస్తే తక్షణమే బెయిల్ మంజూరుచేసేలా ఆదేశాలు ఇవ్వాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది కోరగా.. ప్రభుత్వ తరపు న్యాయవాది బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. బెయిల్, క్వాష్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవద్దని ప్రభుత్వ లాయర్ కోరారు. తన క్లైంట్‌పై పెట్టిన కేసు కొట్టేయాలని 118 (1) బీఎన్ఎస్ అల్లు అర్జున్‌కు వర్తించదని ఆయన తరపు లాయర్ నిరంజన్ రెడ్డి వాదించారు. అల్లు అర్జున్‌కు బెయిల్ ఇస్తే మీ అభ్యంతరం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా ఈఘటనకు పాల్పడలేదని, తన క్లైంట్‌కు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని నిరంజన్ రెడ్డి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించారు.

**వాదనలు ఇలా..**

క్వాష్ పిటిషన్‌పై విచారణ జరపలేమని న్యాయస్థానం చెప్పడంతో వెంటనే మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అల్లు అర్జున్ తరపు న్యాయవాది కోరారు. ప్రభుత్వ తరపు న్యాయవాది బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. అయినప్పటికీ౼ కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయస్థానం అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేస్తూ నిర్ణయం వెలువరించింది.

**ప్రత్యేకంగా..**

నిందితుడికి బెయిల్ కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యేకమైన కేసుల్లో పై న్యాయస్థానాలు కలుగజేసుకుని మధ్యంతర బెయిల్ ఇచ్చే అవకాశం ఉంటుంది. అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టులో వెయ్యకుండా కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌పై తక్షణ విచారణకు కోర్టు అంగీకరించకపోవడంతో బెయిల్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవాలని లాయర్ కోరడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు చెప్పింది. దీంతో జైలు నుంచి అల్లు అర్జున్ విడుదల కానున్నారు.

**అల్లు అర్జున్ వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే:**



**న్యాయవాది**

అల్లు అర్జున్ ప్రతిసారి తన సినిమా విడుదల రోజు థియేటర్‌కు వెళతారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇప్పుడు కూడా సంధ్య థియేటర్ యాజమాన్యం, నిర్మాత, పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. అల్లు అర్జున్ థియేటర్ మొదటి అంతస్తులో కూర్చున్నారని హైకోర్టుకు తెలిపారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడమంటే వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే అన్నారు. అతనిని అరెస్ట్ చేసినందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదన్నారు. అక్కడున్న పోలీసులు కూడా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఆసక్తి చూపించారన్నారు.

## చట్టం తన పని తాను చేసుకుపోతుంది

టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఇందులో తన జోక్యం ఏమీ ఉండదని.. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. చట్టపరమైన ప్రక్రియ జరుగుతుందన్నారు. తొక్కిసలాటలో ఒకరు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులున్నాయన్నారు. ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా వచ్చారు. ఆ సమయంలోనే ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు గాయాలకు గురయ్యాడు. ఘటనలో మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ముగ్గురిని అరెస్టు చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రేవతి మృతిపై అల్లు అర్జున్ దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు ఆమె కుటుంబానికి రూ.25లక్షల సాయం ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ క్రమంలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు అనంతరం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేశారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరుచనున్నారు. మరో వైపు పుష్ప స్టార్ తరఫు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.

## ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు రద్దు చెయ్యి..

-మొదటిపేజీ తరువాయి

పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ!


-మొదటిపేజీ తరువాయి

క్యాబినెట్ విస్తరణ ఊరిస్తూనే ఉంది. నెలలు గడుస్తున్నా విస్తరణ మాత్రం జరగడం లేదు. ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్‌లో అదనంగా మరో ఆరుగురికి చోటు దక్కే అవకాశం ఉంది. ఈ ఆరు స్థానాల కోసం.. పదుల సార్లు.. అధిష్టానంతో చర్చోప చర్చలు.. మంతనాలు జరిగాయి. ఏడాది పూర్తైనా అదే సాగదీత.. అదే ఊరడింపు..సంక్రాంతికి అన్నారు. అంతలోనే ఉగాది తర్వాత చూద్దామన్నారు. ఇంతలోనే ఆషాఢ మాసం తెరపైకి వచ్చింది. అది పోగానే లోక్‌సభ ఎన్నికలు అడ్డొచ్చాయి. కొత్త పీసీసీ ప్రెసిడెంట్ ఎంపిక తర్వాత.. విస్తరణ పక్కా అంటూ ప్రచారం జరిగింది. చెప్పినట్లుగానే పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పూర్తి చేసింది. ఇక అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. దసరా పండుగకు కొత్త మంత్రులు వస్తారని అధిష్టానం లీకులు ఇచ్చింది. కానీ ఆ లీకులకు అధిష్టానం పోకడలకు పొంతన లేదు. మొన్నటికి మొన్న దీపావళికి పక్కా అంటూ ఊరడించి ఊసురుమనిపించారు అధిష్టానం పెద్దలు. ఇంతలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాగానే మళ్లీ ఢిల్లీ పెద్దలు సైలెంట్ అయ్యారు. ఆ రెండు రాష్ట్రాల ఫలితాలు వచ్చాయి ప్రభుత్వాలు కొలువుదీరాయి. ఐనా క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ.



మంత్రివర్గంలో చోటు కోసం చాలా మంది ఆశావహులు కొండంత ఆశ పెట్టుకున్నారు. అందులో మాజీ మంత్రులతో పాటు సీనియర్ ఎమ్మెల్యేలు, జూనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎవరి లెవల్ లో వారు పైరవీలు చేసుకుంటూ వస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి అధిష్టానం వరకు విన్నపాలు చేసుకుంటున్నారు. దీంతో క్యాబినెట్ బెర్త్ కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య భారీగానే ఉంది. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకట స్వామి, ప్రేమ్ సాగర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వచ్చే నెల మరో 7 ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్‌కు లభించే అవకాశం ఉంది. ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యే ఒకరిద్దరు నేతలకు కూడా మంత్రివర్గంలో పదవి ఆశిస్తున్నారు. ఈ జాబితాలో షబ్బీర్ అలీ, పహీం ఖురేషీ పేర్లు వినిపిస్తున్నాయి.కేబినెట్ బెర్త్‌లు ఆరు ఖాళీ ఉంటే పోటీ పడుతున్న నేతల సంఖ్య పదికి పైగా ఉంది. దీంతో మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు ఢిల్లీ పెద్దలకు బిగ్ టాస్క్‌గా మారిందట. మంత్రి పదవులు ఆశిస్తున్న ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉండటంతో అధిష్టానం ఎటూ తేల్చుకోలేక పోతోందని తెలుస్తోంది. దీనంతటికీ కారణం ఒక్కటే.. అనుకున్న శాఖలు రాకున్నా.. మంత్రి పదవి దక్కకున్నా అసంతృప్తి జ్వాలలు రగిలే అవకాశముంది. అందుకే ఎప్పటికికప్పుడు వాయిదాలు వేస్తూ వస్తోందని ఆ పార్టీ ఇన్‌సైడ్ టాక్..అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రుల సిఫారసులు కూడా హైకమాండ్‌కు తలనొప్పిగా మారాయంట.. కొందరు కర్ణాటక సర్కార్ పెద్దలతో కూడా సిఫార్సులు చేయిస్తున్నారని సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి రికమండేషన్‌ను పరిగణలోకి తీసుకోవాలో తెలియక హైకమాండ్ పెద్దలు అయోమయంలో పడ్డారనేది కాంగ్రెస్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న చర్చ.. విభేదాలు, అలకలు లేకుండా సాఫీగా సాగిపోతున్న సమయంలో మంత్రివర్గ విస్తరణ చేసి లేని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఢిల్లీ పెద్దలు వాయిదాల జపం చేస్తున్నారు. మరి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడని మంత్రి పదవుల ఆశావహులు గుర్రుగా ఉన్నారంట.. మరి హైకమాండ్ ఏం చేస్తుంది, ఈ సారైనా సీఎం హస్తిన టూర్ తీపి కబురుతో ముగుస్తుందో లేదో చూడాలి.

## కాళోజీ కళాక్షేత్రానికి ఆదిలోనే పగుళ్లు



**వరంగల్ :** హైదరాబాద్ లోని రవీంద్ర భారతిని తలదన్నేలా వరంగల్ లో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రానికి ఆదిలోనే పగుళ్లు ఏర్పడ్డాయి. గత, ప్రస్తుత ప్రభుత్వాలు మొత్తంగా రూ.90 కోట్ల వరకు వెచ్చించి, ప్రజా కవి కాళోజీ నారాయణరావు పేరున నిర్మించిన ఈ కళాక్షేత్రం ఓపెనింగ్ నిర్వహించి నెల కూడా దాటకముందే ఈ పగుళ్ల వ్యవహారం కలకలం రేపుతోంది. శంకుస్థాపన చేసి పదేళ్లపాటు పట్టించుకోకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం, క్రెడిట్ కొట్టేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం హడావుడిగా పనులు పూర్తి చేయడం వల్లే కళాక్షేత్రానికి ఈ దుస్థితి ఎదురై ఉంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు అసంపూర్తిగా ఉండటంతో పాటు సరిగా క్యూరింగ్ కాకముందే హడావుడిగా ప్రారంభానికి సిద్ధం చేయడం వల్ల గోడలు నెర్రలుబారాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా రూ.90 కోట్లు పెట్టి పూర్తి చేసిన కళాక్షేత్రం ఆదిలోనే పగుళ్ల బారిన పడటంతో దాని నాణ్యత ప్రమాణాలు అధికారులు కూడా పట్టించుకోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తెలంగాణ ఏర్పడిన కొత్తలో వరంగల్ కు వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరున కళాక్షేత్రం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు 2014 సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా వరంగల్ కు వచ్చిన కేసీఆర్.. ఈ మేరకు హయగ్రీవాచారి గ్రౌండ్ పక్కనే ఉన్న నాలుగెకరాల స్థలంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. రవీంద్ర భారతిని తలదన్నేలా కాళోజీ కళాక్షేత్రం నిర్మించాలంటూ రూ.50 కోట్లు కూడా ప్రకటించారు. శంకుస్థాపన చేసిన తరువాత సరైన సమయంలో నిధులు విడుదల కాకపోవడం వల్ల పనులు నెమ్మదించాయి. స్థానిక ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోకపోవడం, కాళోజీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా పనులు పూర్తి చేస్తామంటూ హడావుడి చేయడం తప్ప పెద్దగా శ్రద్ధ పెట్టకపోవడంతో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు కాళోజీ కళాక్షేత్రం పనులు మాత్రం పూర్తి కాలేదు. దీంతో పదేళ్ల పాటు కాళోజీ కళాక్షేత్రం అసంపూర్తిగానే ఉండిపోయింది. ఏ ఎన్నిక వచ్చిన ప్రతిపక్షాలకు ఇదొక అస్త్రంగా మాత్రమే ఉపయోగపడింది.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పనులను సాగదీయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇక్కడి లీడర్లు కాళోజీ కళాక్షేత్రాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఈ మేరకు బడ్జెట్ అంచనాలు మార్పించి, రూ.90 కోట్లకు పెంచారు. ఆ తరువాత నిధులు తీసుకొచ్చి పనులు పూర్తి చేయించారు. కాళోజీ కళాక్షేత్రం ఓపెనింగ్ ను ఛాలెంజింగ్ గా తీసుకున్న ఇక్కడి ఎమ్మెల్యేలు పనుల్లో నాణ్యతా ప్రమాణాలపై మాత్రం పెద్దగా దృష్టి పెట్టలేదు. వేగంగా పూర్తి చేయాలని టార్గెట్లు పెట్టడం తప్ప పనుల నాణ్యతను ఎప్పుడూ పట్టించుకోలేదు. దీంతో ఆఫీసర్లు మాత్రం ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల మేరకు పనులు స్పీడప్ చేయించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభానికి సిద్ధం చేశారు. మొదట కాళోజీ జయంతి సెప్టెంబర్ 9న ఓపెనింగ్ చేద్దామనుకున్నప్పటికీ.. ఆరోజు సీఎం టూర్ ఖరారు కాకపోవడంతో కళాక్షేత్రం ఓపెనింగ్ వాయిదా వేశారు. చివరకు నవంబర్ 19న వరంగల్ పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాళోజీ కళాక్షేత్రాన్ని గ్రాండ్ గా ఓపెనింగ్ నిర్వహించారు.కాళోజీ కళాక్షేత్రం క్రెడిట్ కొట్టేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరాటపడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాక్షేత్రం భీములు, గోడలు బీటలు వారడంతో దాని భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు అందులో అధికారికంగా ఒకట్రెండు ప్రోగ్రామ్స్ మాత్రమే జరగగా.. ఓపెనింగ్ చేసిన నెల రోజుల్లోగానే లోపాలు బయటపడటం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. క్రెడిట్ కొట్టేసేందుకు ప్రజాధనాన్ని వృథా చేస్తారా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుండగా.. కాళోజీ అభిమానులు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం ఇప్పుడే పగుళ్ల బారిన పడగా.. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపడతారో చూడాలి.

# అంతు చిక్కని రేవంత్ వ్యూహం

-మొదటిపేజీ తరువాయి

మార్మోగిపోతోంది. ఆయన హృదయాన్ని పలకరిస్తే.. మన మనసు పులకరించి పోవాల్సిందే. ఆయన నోటి వెంట జానపదాలు జలపాతాల్లా ప్రవహిస్తూనే ఉంటాయి. అలాంటి ఉద్యమ కళాకారుడిని పెద్దల సభకు పంపించింది బీఆర్ఎస్. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు ముద్రపడింది. ఆ ముద్రను తొలగించేందుకు ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్న కీలక కళాకారుల్ని, ఉద్యమకారుల్ని కాంగ్రెస్ తన వైపు తిప్పుకునేందుకు ట్రై చేస్తోందని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించి ఆ పాట రాసిన అందెశ్రీని తమ వైపు తిప్పుకోగలిగారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న గోరటి వెంకన్నకు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించడంతో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో ఉన్న గోరటి వెంకన్న ఆ నజరానాను తీసుకుంటారా లేదా అని పెద్ద చర్చగా మారింది. ఓ కళాకారుడిగా తీసుకుంటే తప్పేంటని వాదించే వాళ్లు కూడా లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నజరానాలను తీసుకుంటే ఆ పార్టీకి విధేయులుగా మారిపోయినట్లేనని చర్చ కూడా జరుగుతుంది. నజరానా పుచ్చుకుంటే బీఆర్ఎస్ పెద్దలు ఈ విషయాన్ని సీరియస్‌గానే అవకాశం కూడా ఉంది.దీంతో ప్రభుత్వ నజరానా తీసుకోవాలా వద్దా అని గోరటి వెంకన్న డైలామాలో ఉన్నట్లు సమాచారం. గోరటి వెంకన్న ఎక్కడ చేజారిపోతారోనని బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయ్యింది. గోరటి వెంకన్నను కారు దిగకుండా చేసే బాధ్యతలను ఆయన సామాజికవర్గానికి చెందిన ఓ యువ నేతకు అప్పగించారు. దీంతో ఆయన రెండు, మూడ్రోజులుగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఎమ్మెల్సీ సొంత పనులపై బయటకు వెళ్లినా ఆ యువ నేత మాత్రం నీడలా వెంటే ఉంటున్నారట.గోరటి వెంకన్న కూడా ప్రభుత్వ నజరానా తీసుకోనని.. తీసుకుంటానని ఇప్పటి వరకు క్లారిటీ ఇవ్వలేదు. దీంతో గోరటి వెంకన్న నిర్ణయం ఎలా ఉండబోతుందని ఉత్కంఠ మొదలైంది. ఇప్పటికే గోరటి వెంకన్న బీఆర్ఎస్ పార్టీతో అంటిముట్టన్నట్లు ఉంటున్నారు. ఇప్పుడు సడెన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం నజరానా ప్రకటించడంతో గోరటి వెంకన్న ఎలా రియాక్ట్ అవుతారని పెద్ద టాపిక్ గా మారింది.

# సీవరేజ్ స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్ :** మరికొన్ని ఎస్టీపీలను ప్రారంభించేందుకు హైదరాబాద్ జలమండలి సిద్ధమవుతోంది. జనవరి నాటికి 9 ఎస్టీపీలు ప్రారంభించాలని యోచిస్తోంది. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. కొత్త ఎస్టీపీల ప్రారంభంతో మూసీ నీటి ప్రక్షాళనలో మరో అడుగు ముందుకు పడినట్లు అవుతుంది.రానున్న జనవరి నాటికి హైదరాబాద్ నగరంలో మరికొన్ని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు(ఎస్టీపీ) అందుబాటులోకి రానున్నాయి. ఆ దిశగా జల మండలి అడుగులు వేస్తోంది. పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసేలా కార్యాచరణను సిద్ధం చేసింది. నగరంలో మరో 9 ఎస్టీపీలు నిర్మాణ దశలో ఉన్నాయి.ఈ నిర్మాణలపై ఇటీవలే జల మండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని.. జనవరి నాటికి పనులు పూర్తి అవ్వాలని ఆదేశించారు. సరిపడా కార్మికులను ఈ ఎస్టీపీల నిర్మాణానికి కేటాయించాలని నిర్మాణ సంస్థకు కూడా సూచించారు. వివిధ దశల్లో పనులు పూర్తి చేయడానికి నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి కాకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఎస్టీపీల నిర్మాణంలోని వివిధ దశల పనులు అవకాశం ఉన్నంత వరకు సమాంతరంగా జరగాలని ఎండీ అశోక్ రెడ్డి సూచించారు. అనుకున్న సమయానికి ఎలెక్ట్రో మెకానికల్ ఈక్విప్మెంట్ సమకూర్చుకోవాలని? ఇందుకు గానూ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రెండు షిఫ్టుల్లో పనులు జరగాలని సూచించారు. ఎస్టీపీల నిర్మాణంలో భద్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొన్నారు. కార్మికులు కచ్చితంగా భద్రతా పరికరాలను వినియోగించేలా చూడాలని చెప్పారు. ఎస్టీపీల నిర్మాణం జరుగుతున్న ప్రదేశాల్లో తగు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.జలమండలి ఎస్టీపీ ప్రాజెక్టుల్లో నిర్మిస్తున్న వాటిల్లో.. ఇప్పటికే 11 ఎస్టీపీలు ప్రారంభమయ్యాయి. మరో 9 ఎస్టీపీలు నిర్మాణం దశలో ఉన్నాయి. వీటిలో డిసెంబర్ లో పాలపిట్ట, వెన్నల గడ్డ ఎస్టీపీలు పూర్తి కావాలన్నారు. జనవరిలో అంబర్ పేట్, ముల్లకత్వ చెరువు, శివాలయ నగర్, నలగండ్ల, అత్తాపూర్, రెయిన్ బో విస్తా, రామ చెరువు దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీలు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.నిరంతర పకడ్బందీ పర్యవేక్షణతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మాట్లాడిన ఆయన? "సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ - హైదరాబాద్" లక్ష్యంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభించామని 70 రోజులు పూర్తయిందన్నారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని 50 శాతం చేరుకున్నట్లు తెలిపారు. బుధవారం నాటికి 12673 ప్రాంతాల్లో 1602 కిలోమీటర్ల మేర సీవరేజ్ పైపు లైన్, 1.22 లక్షల మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు చేసినట్లు చెప్పారు. మురుగు నీటి నిర్వహణలో రోజూవారీగా ఉపయోగించే 220 ఎయిర్ టెక్ మిషన్లు, 146 సిల్ట్ తరలింపు వాహనాలు, సీవరేజ్ సిబ్బందినే ఇందులోనూ వాడుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు.




# 34కి.మీ మైలేజీ ఇచ్చే కారుకు EMI ఎంత?

ఈ కారును కొనుగోలు చేయాలనుకుంటే, పూర్తి మొత్తాన్ని చెల్లించే బదులు, మీరు ఫైనాన్స్ కూడా చేయవచ్చు. దీని కోసం మీరు డౌన్ పేమెంట్, ఈఎంఐ గణనను అర్థం చేసుకోవాలి. మారుతి సుజుకి వ్యాగన్ఆర్ సిఎన్‌జి. మారుతి సుజుకి కార్లు సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో ఉంటాయి. మంచి మైలేజీని కూడా ఇస్తాయి. ఇండియన్ మార్కెట్లో బాగా ఇష్టపడే ఈ కార్లలో విభిన్న మోడల్స్ ఉన్నాయి. ఈ కార్లలో ఒకటి మారుతి సుజుకి వ్యాగన్ఆర్. కంపెనీ ఈ కారు CNG వెర్షన్‌ను కూడా విక్రయిస్తుంది. మీరు ఈ కారును కొనుగోలు చేయాలనుకుంటే, పూర్తి మొత్తాన్ని చెల్లించే బదులు, మీరు ఫైనాన్స్ కూడా చేయవచ్చు. దీని కోసం మీరు డౌన్ పేమెంట్, ఈఎంఐ గణనను అర్థం చేసుకోవాలి. మారుతి సుజుకి వ్యాగన్ఆర్ సిఎన్‌జి బేస్ మోడల్ ఎల్ఎక్స్ఐ దీని ఆన్-రోడ్ ధర ఢిల్లీలో రూ. 6 లక్షల 45 వేలు. నగరాలను బట్టి ఈ ధర మారవచ్చు. దీని బేస్ మోడల్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 1 లక్ష డౌన్ పేమెంట్ చెల్లించాలి. ఈ కారును కొనుగోలు చేయడానికి, మీరు 9.8 శాతం వడ్డీ రేటుతో 5 సంవత్సరాల పాటు బ్యాంక్ లేదా ఫైనాన్స్ కంపెనీ నుండి రుణం తీసుకుంటే, మీకు రూ. 5.45 లక్షల వరకు రుణం లభిస్తుంది. ఇప్పుడు మీరు బ్యాంక్ లేదా కంపెనీ తీసుకున్న ఈ లోన్‌ని EMI రూపంలో తిరిగి చెల్లించాలి. మీరు 5 సంవత్సరాల పాటు వడ్డీ రేటుతో సహా మొత్తం రూ.6.91 లక్షలు బ్యాంకుకు చెల్లించాలి. ఈ రుణాన్ని తిరిగి చెల్లించడానికి మీరు ప్రతి నెలా రూ. 11,000 EMI చెల్లించాలి. రుణం, వడ్డీ రేటు మీ క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుందని తెలుసుకోవడం ముఖ్యం.

# 5 నెలల వ్యాలిడిటీ, 320GB డేటాతో బీఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్!

బీఎస్ఎన్ఎల్ చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తుంది. ఇది కాకుండా, కంపెనీ అనేక చౌక రీఛార్జ్‌లను కలిగి ఉంది. మీరు వాటిని సద్వినియోగం చేసుకోవచ్చు. ప్రైవేట్ కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచడంతో ప్రజలు BSNL వైపు మొగ్గు చూపుతున్నారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది కస్టమర్లు తమ నంబర్లను ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ BSNL కి పోర్ట్ చేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ చాలా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌లను అందజేయడమే దీనికి కారణం. ఈ సిరీస్‌లో బీఎస్ఎన్ఎల్ 5 నెలల చెల్లుబాటుతో కొత్త, చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది ఇతర టెలికాం కంపెనీల కంటే చాలా చౌకగా ఉంటుంది.

ప్రైవేట్ కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచడంతో ప్రజలు BSNL వైపు మొగ్గు చూపుతున్నారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది కస్టమర్లు తమ నంబర్లను ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ BSNL కి పోర్ట్




చేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ చాలా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌లను అందజేయడమే దీనికి కారణం. ఈ సిరీస్‌లో బీఎస్ఎన్ఎల్ 5 నెలల చెల్లుబాటుతో కొత్త, చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌ను ప్రారంభించింది.

ఇది ఇతర టెలికాం కంపెనీల కంటే చాలా చౌకగా ఉంటుంది. ఈ ప్లాన్‌ని యాక్టివేట్ చేయడానికి కస్టమర్ రూ.997 వెచ్చించాల్సి ఉంటుంది. ఇది కస్టమర్‌కు 160 రోజులు (5 నెలలు) చెల్లుబాటును ఇస్తుంది. ఇది కాకుండా, రోజుకు 2GB హై-స్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది అంతకాకుండా ఇది 160 రోజుల్లో మొత్తం 320GB డేటా లభిస్తుంది. రోజువారీ 100 ఉచిత SMS, అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. రూ. 997 ఈ గొప్ప బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ప్లాన్‌లో కస్టమర్ ఆల్ ఇండియా ఫ్రీ రోమింగ్, జింగ్ మ్యూజిక్ BSNL ట్యూన్స్, హార్డీ గేమ్స్, ఛాలెంజర్ అరేనా గేమ్స్, గేమ్ఆన్ ఆస్ట్రోటెల్ వంటి అనేక సేవలను పొందుతారు. బీఎస్ఎన్ఎల్ కొత్త రూ. 997 రీఛార్జ్ ప్లాన్ దీర్ఘ కాల వ్యాలిడిటీ, చౌక డేటా, కాలింగ్ సేవలను కోరుకునే కస్టమర్లకు గొప్ప ఆప్షన్ అనే చెప్పాలి. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ఎక్కువ కాలం చెల్లుబాటు పొందుతారు. అలాగే డేటా ప్రయోజనం కూడా పొందుతారు. ఇతర కంపెనీలతో పోలిస్తే బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ ఉత్తమమైనది. బీఎస్ఎన్ఎల్ చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తుంది. ఇది కాకుండా, కంపెనీ అనేక చౌక రీఛార్జ్‌లను కలిగి ఉంది.





# ఆయుష్మాన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు

ఉద్యోగం, వ్యాపారాల నుంచి రిటైర్ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకునే సీనియర్ సిటిజన్లందరూ ఎదుర్కొనే పెద్ద సమస్య అనారోగ్యం. వివిధ రకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలు ఎప్పుడూ దాడి చేస్తుంటాయి. వారికి వచ్చే పింఛన్లు, ఇతర ఆదాయంలో ఎక్కువ భాగం ఆస్పత్రిలో వైద్య ఖర్చులకు సరిపోతాయి. ఇక పేదవారి సంగతి అయితే చెప్పనవసరం లేదు. వైద్యం చేయించుకోవడానికి డబ్బులు సరిపోక తీవ్ర అవస్థలు పడతారు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం జేఏవై)లో రూ.5 లక్షల వరకూ ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. దీనికోసం 70 ఏళ్ల దాటిన వారందరూ ఆయుష్మాన్ వే వందన కార్డును తీసుకోవాలి. ఈ కార్డును ప్రారంభించిన రెండు నెలలలోపే 25 లక్షల మంది నమోదు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2024 అక్టోబర్ 29వ తేదీన ఆయుష్మాన్ వే వందన కార్డును ప్రారంభించారు. అనంతరం రెండు నెలల్లోనే దాదాపు 25 లక్షల మంది ఈ కార్డు తీసుకున్నారు. దీని ద్వారా 70 ఏళ్లు, అంత కంటే ఎక్కువ వయసున్న సీనియర్ సిటిజన్లందరికీ వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకూ ఉచితం వైద్యం అందిస్తారు. గతంలోనే ఈ పథకం అమల్లో ఉంది. దాని ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల విలువైన వైద్యం అందించేవారు. కుటుంబంలోని సభ్యులందరికీ ఇది వర్తించేది. ఇప్పుడు ఆ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా రూ.5 లక్షల వైద్య సాయం అందించేందుకు ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. సీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా దీన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలోని అతి పెద్ద ఆరోగ్య పథకంగా పీఎంజేఏవైని చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018 సెప్టెంబర్ 23న జార్ఖండ్ లో దీన్ని ప్రారంభించారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా కవరేజీ అందుతుంది. పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా నగదు రహిత చికిత్సలు అందుతాయి. మందులు, చికిత్స రుసుము, డాక్టర్ ఫీజు, ఓటీ-ఐసీయూ ఫీజులు దీనిలోనే ఉంటాయి. సాధారణంగా కుటుంబంలో తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దవారు ఉంటారు. వీరిలో పెద్దవారికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

# గూగుల్ యూజర్లకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి ఏఐ పవర్డ్ ఫీచర్లు

ప్రస్తుతం ఏ విషయం గురించి తెలుసుకోవాలన్నా గూగుల్ లో సెర్చ్ చేయడం అందరికీ అలవాటు. గుండుసూది నుంచి అంతరిక్షం వరకూ అన్ని అంశాలు దానిలో ఉంటాయి. చేతిలో సెల్ ఫోన్ ఉంటే చాలు ప్రపంచమంతా దగ్గర ఉన్నట్టే. గూగుల్ కూడా కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు అనేక అప్ డేట్లు చేస్తుంది. దీనిలో భాగంగా ఆండ్రాయిడ్ పరికరాల కోసం ఆర్టిఫీషియల్ పవర్డ్ ఫీచర్ల కొత్త సెట్ ను ప్రారంభించింది. ఆండ్రాయిడ్ 15 పరికరాలన్నింటికీ దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గూగుల్ తెలిపిన వివరాల ప్రకారం కొత్త సెట్ ఏఐ ఫీచర్లు వినియోగదారులకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిలో ఆడియో క్యాప్షన్లు, ఇమేజ్ వివరణలు, కొత్త స్టిక్కర్ కాంబో తదితర వాటిని ప్రవేశపెట్టారు. అలాగే గూగుల్ ఫిక్సెల్ స్మార్ట్ ఫోన్ల కోసం ప్రత్యేకంగా అదనపు ఫీచర్లను విడుదల చేశారు. ఇవన్నీ రాబోయే కొన్ని వారాల్లో అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. గూగుల్ కొత్త ఏఐ ఫీచర్ల ప్రత్యేకతలను తెలుసుకుందాం.

ఎక్స్‌ప్రెసివ్ క్యాప్షన్ ఫీచర్ లో భాగంగా మీకు క్యాప్షన్ పంపిన వారి భావోద్వేగాన్ని తెలుసుకోవచ్చు.




వాల్యూమ్,టోన్, పదాల కంటే శబ్దాలపై ఎక్కువ శ్రద్ధ పెడుతుంది. క్యాప్షన్లలో గుసగుసలు, చీర్స్, చప్పట్లు అన్ని తెలుస్తాయి. అంధులు, తక్కువ కంటి చూపు ఉన్నవారి కోసం ఇమేజ్ క్యూఅండ్ఏ ఇన్ లుక్ అవుట్ అనే ఫీచర్ చాలా ఉపయోగపడుతుంది. మీ పరిసరాల గురించిన సమాచారాన్ని మీకు అందిస్తుంది. ఈ యాప్ ద్వారా ఒక ఫొటోను తీసి అప్ లోడ్ చేయండి. దాని గురించి వివరాలు మీకు బిగ్గరగా పైకి చెబుతుంది. ఎమోజీ కిచెన్ అనే ఫీచర్ తో మీకు కావాల్సిన ఎమోజీలను రూపొందించుకునే వీలుంటుంది. దీని ద్వారా రెండు ఎమోజీలను కలిపి ఓ ప్రత్యేకమైన స్టిక్కర్ గా మార్చుకోవచ్చు. ఇది ఆపిల్ లోని జెన్మోజీని పోలి ఉంటుంది. కానీ అది ఇంకా అందుబాటులోకి రాలేదు. ఎమోజీ కిచెన్ మాత్రం అందరికీ అందుబాటులో ఉంది. క్యూఆర్ కోడ్ ఫీచర్ తో ఫొటోలు, వీడియోలు, పత్రాలను వేరొకరికి పంపడం మరింత సులభంగా, సురక్షితంగా ఉంటుంది. ముందుగా మీరు పంపాలనుకున్న మీడియా ఫైల్ ను ఎంపిక చేసుకోవాలి. క్యూఆర్ కోడ్ ను నొక్కాలి. సురక్షిత బదిలీ కోసం ఇతరులను స్కాన్ చేయాలి. గూగుల్ డిస్క్ ఫీచర్ ద్వారా మెరుగైన స్కాన్ సేవలు పొందవచ్చు. రశీదులు, పత్రాలు, గుర్తింపు కార్డులను సరైన కాంట్రాస్ట్, వైట్ బ్యాలెన్స్ తో మాన్యువల్ ఎడిటింగ్ లేకుండా సేవ్ చేసుకోవచ్చు. వాటిని ఫొటో తీసిన వెంటనే ఈ ఫీచర్ ద్వారా డిజిటల్ వెర్షన్ లో సేవ్ అవుతాయి.

# బ్యాంకులకు ఆర్బీఐ సూచనలు

దేశంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఇటీవల కాలంలో టెక్నాలజీ విపరీతంగా పెరిగింది. అన్ని పనులు ఆన్ లైన్ లో సులువుగా జరిగిపోతున్నాయి. ముఖ్యంగా బ్యాంకు లావాదేవీలను ఇంటి నుంచే చాలా వేగంగా చేసుకునే వీలు కలిగింది. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పొందాలన్నా, ఆర్థిక లావాదేవీలు చేయాలన్నా బ్యాంకు ఖాతా చాలా అవసరం. చాలా మంది తమ అవసరాల కోసం బ్యాంకు ఖాతాలను ప్రారంభిస్తారు. ఒకటి, రెండు స్లారు లావాదేవీలు జరిపి వదిలేస్తారు. ఇక వాటిని పట్టించుకోవడంతో డియాక్టివ్ అయిపోతాయి. అయితే ఈ డియాక్టివ్ నిబంధనలలో మార్పులు రానున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఇండియా (ఆర్బీఐ) సూచనలు, సలహాల మేరకు బ్యాంకులు తమ కార్యకలాపాలు జరుపుతాయి. వడ్డీ రేట్ల విధింపు, డిపాజిట్ల సేకరణ తదితర విషయాన్ని ఆ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. బ్యాంకుల నిబంధనల్లో వచ్చే మార్పులకు ఆర్బీఐ నిర్ణయాలే ఆధారమవుతాయి. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాల డియాక్టివేషన్ కు సంబంధించి ప్రస్తుత నిబంధనలను మార్చాలని కోరుతూ ఆర్బీఐకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఫారసులు చేసింది. బ్యాలెన్స్ విచారణ తదితర ఆర్థికేతర కార్యకలాపాలు సైతం ఖ్షాతాను యాక్టివేట్ గా ఉంచడానికి సరిపోయేలా పరిగణించాలని కోరింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ సీఎస్ శెట్టి ఇటీవల మాట్లాడుతూ ప్రభుత్వం సహాయం కోసం ఖాతాను తెరిచే వారిలో చాలామంది పరిమితంగానే ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారన్నారు. ఖాతాను ప్రారంభించిన తర్వాత కొన్నిసార్లు మాత్రమే నిధులను ఉపసంహరించుకుంటారన్నారు. నిర్ణీత కాలంలో లావాదేవీలు జరగకపోవడం వల్ల ఈ ఖాతాలు డీయాక్టివ్ అవుతున్నాయన్నారు. దీని వల్ల పలు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఆర్థిక లావాదేవీలు జరగకపోయినా ఆర్థికేతర చర్యలు అంటే ఖాతా తనిఖీ వంటివి జరుగుతుంటే వాటిని కొనసాగించాలన్నారు. ఈ మేరకు నిబంధరలను మార్పు చేయాలని ఆర్బీఐని కోరారు. ఎస్బీఐ సిఫారసులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు బ్యాంకులన్నింటికీ ఆదేశాలు జారీ చేసింది. స్తంభింపజేసిన ఖాతాలను సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరింది. దీంతో బ్యాంకులన్నీ ఆ మేరకు చర్యలు తీసుకున్నాయి. ఎస్బీఐ కూడా వెంటనే రంగంలోకి దిగింది. అయితే ఇలాంటి డియాక్టివ్ ఖాతాలు ఎన్ని ఉన్నాయో స్పష్టంగా తెలపలేదు. ఎక్కువ కాలం పాటు ఆర్థిక లావాదేవీలు జరగని ఖాతాలను క్రియారహిత ఖాతాలు ఉంటారు. కొందరు కస్టమర్లు తమ ఖాతాలను పట్టించుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. బ్యాంకు నిబంధనల ప్రకారం కొంతకాలానికి ఇవి డియాక్టివ్ అవుతాయి. అనంతరం వాటిలో ఉన్న నగదును తీసుకునే, జమ చేసుకునే అవకాశం ఖాతాదారులకు ఉండదు. వీటిపై ప్రస్తుతం ఆర్బీఐ కొత్తగా చర్యలు తీసుకోనుంది.

# ఒక్క అక్షరంతో రెండు కంపెనీల మధ్య వివాదం

మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ నుంచి విడుదల కానున్న ఎలక్ట్రిక్ కారు పేరు మారింది. మహీంద్రా బీఈ 6ఈ పేరుతో లాంచింగ్ సమయంలో ఈ కారును విడుదల చేశారు. ఈ పేరుపై ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో అభ్యంతరం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో పేరులో స్వల్పంగా మార్పు చేయాలని మహీంద్రా నిర్ణయించింది. ఇక నుంచి బీఈ 6గా పిలవనుంది. ఇండిగా అభ్యంతరాల నేపథ్యంలో ఈ అనే అక్షరాన్ని తొలగించింది. ఒక్క చిన్న అక్షరంతో రెండు దిగ్గజ కంపెనీల మధ్య వివాదం రేగింది. మహీంద్రా కంపెనీ ఇటీవల ఈవీ విభాగంలో బీఈ 6ఈ అనే మోడల్ కారును ఆవిష్కరించింది. 2025 ఫిబ్రవరిలో మార్కెట్ లోకి విడుదల చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. అయితే 6ఈ అనే పేరుపై ఇండిగో సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. తాము 6ఈ బ్రాండింగ్ ను ఇప్పటికే వివిధ సేవల్లో వినియోగిస్తున్నామని తెలిపింది. విమాన సర్వీసులతో పాటు 6ఈ ఫ్లెక్స్, 6ఈ లింక్, 6ఈ ప్రైమ్ తదితర వాటిని అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో మహీంద్రా కంపెన తన కారు 6ఈ పేరు పెట్టడాన్ని ఖండించింది. వివాదం కోర్టు వరకూ వెళ్లడంతో మహీంద్రా కంపెనీ తన కారు పేరు మార్చడానికి నిర్ణయం తీసుకుంది. తన కారులోని ఈ అనే పేరును తొలగించింది. ఇండిగో నిరాధర ఆరోపణలు చేస్తోందని, దీనిపై కోర్టులో తమ పోరాటం ొనసాగుతుందని వెల్లడించింది. తమ ఖాతాదారులకు మెరుగైన ఉత్పత్తులను పరిచయం చేయడం, మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపింది.మహీంద్రా కంపెనీ



ప్రతినిధులు ఈ విషయంపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇండిగో సంస్థ వాడుతున్నబ్రాండింగ్ 6ఈ అని, తమ కొత్త కారు పేరు బీఈ 6ఈ అని వివరణ ఇచ్చారు. తాము కేవలం 6ఈ అనే పేరును మాత్రమే వాడడం లేదని, దానికి ముందు బీఈ కూడా ఉందని తెలిపారు. కాబట్టి ఈ పేర్ల మధ్య తేడాలు ఉన్నాయన్నారు. ఏది ఏమైనా ఇండిగో విమానయాన సంస్థ అభ్యంతర నడుమ తన కారు పేరును స్వల్పంగా మార్పు చేయాలని మహీంద్రా కంపెనీ నిర్ణయించుకుంది. ఈ కారు విడుదల ముందే వివాదంలో చిక్కుకోవడంతో ఈ చర్యలు తీసుకుంది.

కేవలం ఒక్క ఈ అనే చిన్న అక్షరం రెండు పెద్ద కంపెనీల మధ్య వివాదానికి కారణమైంది.

# రాజ్యసభ చైర్మెన్‌ది పక్షపాత ధోరణి



న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా బ్లాక్ పార్టీలు విమర్శించాయి. నిబంధనలకు విరుద్ధంగా ఆయన రాజకీయాలు నడుపుతున్నారని ధ్వజమెత్తాయి. అందుకే జగదీప్ ధన్కర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టామని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. బుధవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. ధన్కర్ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిలా వ్యవహరిస్తున్నారని, అనుభవజ్ఞులైన ప్రతిపక్ష నేతలను సభలో మాట్లాడకుండా తరచూ అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రతిపక్షం పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. సభను నియమ నిబంధనలతో కాకుండా రాజకీయాలతో నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. "ఉపరాష్ట్రపతి పదవి రాజ్యాంగ బద్ధంగా రెండోది. ఇప్పటి వరకు ఆ పదవి నుంచి తొలగించే తీర్మానం ఎన్నడూ రాలేదు. ఎందుకంటే గతంలో అధికారంలో ఉన్న వారందరూ ఎప్పుడూ రాజకీయంగా లేరు. కానీ నేడు పార్లమెంటులో రాజకీయాలు జరుగుతున్నాయని చెప్పవలసి వచ్చింది. అధికార పార్టీ సభ్యులు మాట్లాడినప్పుడు జోక్యం చేసుకోరు. అదే ప్రతిపక్ష సభ్యులు మాట్లాడితే వెంటనే జోక్యం చేసుకుంటారు. స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో పక్షపాతంతో కూడిన వైఖరి వల్ల అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది. చైర్మెన్ కొన్నిసార్లు ప్రభుత్వాన్ని పొగిడేవారు. మరి కొన్నిసార్లు తనను తాను ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తినని పేర్కొనేవారు. నేతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసేవారు" అని ఖర్గే అన్నారు. "సభా నాయకుడు మాట్లాడినప్పుడు ఎంత అవకాశం ఇస్తారో, ప్రతిపక్షనేతగా తాను మాట్లాడినప్పుడు కూడా అంతే అవకాశం ఇవ్వాలి. అదే రూల్ చెబుతోంది. కానీ చైర్మెన్ అలా చేయరు. అతని ప్రవర్తన దేశ గౌరవాన్ని దెబ్బతీసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆయన అలాంటి పరిస్థితిని తెచ్చిపెట్టారు. అందుకే అవిశ్వాసం తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది. రాజ్యాంగం గురించి చాలా ఆలోచించిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే మేము ఈ చర్య తీసుకున్నాం. అదే దేశ ప్రజలకు చెప్పాలనుకుంటున్నాం" అని అన్నారు. "రాజ్యాంగం, రాజ్యాంగ సంప్రదాయానికి బదులు ఆయన తన తదుపరి పదోన్నతి కోసం ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. సభకు సంరక్షకుడిగా, ప్రతి సభ్యుని హక్కుల పరిరక్షకుడిగా చైర్మెన్ రాజకీయాలకు అతీతంగా ఉండాలి. కానీ ప్రతిపక్ష పార్టీలను బహిరంగంగా విమర్శించే అధికార పక్షానికి అధికార ప్రతినిధిలా ప్రవర్తించే ఉపరాష్ట్రపతిని మన చరిత్రలోనే తొలిసారి చూస్తున్నాం. ఈ నోటీసుతో ముందుకు వెళ్లడం తప్ప మాకు వేరే మార్గం లేకుండా పోయిందని చెప్పడానికి నేను చాలా బాధపడ్డా. గత మూడేండ్లుగా క్లిష్టమైన సమస్యలను లేవనెత్తడానికి సమయం ఇవ్వకుండా, సీనియర్ సభ్యులను సైతం తక్కువ చేసి మాట్లాడారు" అని ఖర్గే అన్నారు.

# దక్షిణ కొరియా మాజీ మంత్రి ఆత్మహత్యాయత్నం



సియోల్ : దక్షిణ కొరియా రక్షణశాఖ మాజీ మంత్రి కిమ్‌యాంగ్ హ్యూన్, పోలీస్‌ల కస్టడీ లోనే ఆత్మహత్యకు ప్రయత్నించారు. కానీ చివరినిమిషాల్లో ఆయన ప్రయత్నాలను అడ్డుకున్నారు. గత రాత్రి బలవన్మరణానికి పాల్పడేందుకు కిమ్ ప్రయత్నించారు. గత ఆదివారం నుంచి ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారు. మంగళవారం ఆయనను అధికారికంగా పోలీస్‌లు అరెస్ట్ చేశారు. అరెస్టుకు కొన్ని నిమిషాల ముందు హ్యూన్ ఆత్మహత్యకు ప్రయత్నించారు. తనను అరెస్టు చేయబోతున్నారని తెలియగానే ఆయన ఆత్మహత్యకు ప్రయత్నించారని కొరియా పార్లమెంట్ లో కమిషనర్ జనరల్ ఆఫ్ కొరియా కరెక్షనల్ సర్వీస్ తెలియజేశారు. కొరియా మీడియా సంస్థ షిన్‌యోంగ్ హేలో కథనం ప్రకారం హ్యూన్ డిటెన్షన్ సెంటర్ లోని టాయిలెట్‌కు వెళ్లి అక్కడ తన అండర్‌వేర్‌తో ఉరిపోసుకోడానికి ప్రయత్నించారు. కానీ కరెక్షనల్ అధికారులు ఆయన ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ప్రస్తుతంఆయనను గార్డింగ్ రూమ్‌లో పెట్టారు. ఇటీవల దక్షిణ కొరియా నుంచి సైనిక పాలన ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిపాదన చేసింది మంత్రి కిమ్. దక్షిణ కొరియాలో డిసెంబర్ 3న సైనిక పాలన విధిస్తూ ప్రకటన చేశారు. కొరియాలో సైనికపాలన విధించే ప్రయత్నం చేశారన్న ఆరోపణలపై అధ్యక్షుడు యూన్‌సుక్ ఇయోల్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈకేసులో రక్షణ మంత్రి కూడా ప్రధాన నిందితుడిగా ఉన్నారు. అరెస్టుకు ముందు ఆయన తనకు వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను నాశనం చేసేందుకు ప్రయత్నించారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. హ్యూన్‌ను కఠినంగా శిక్షిస్తామని బుధవారం కొరియా కోర్టు ప్రతినిధి తెలిపారు. సైనిక పాలన విధించే విషయంలో ఆధారాల కోసం అధ్యక్షుడు కార్యాలయం లో పోలీస్‌లు తనిఖీలు చేయడం విశేషం.

# తైవాన్ చుట్టూ చైనా బలగాల మోహరం



బీజింగ్ : తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి.

తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పింది. వేర్పాటువాద కార్యకలాపాలను ఏమాత్రం సహించమని పేర్కొంది. చైనా లోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూ.. " తైవాన్ వేర్పాటువాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కు అయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అన్ని చర్యలు తీసుకొంటాం" అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పీఎల్ఏ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలు పెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఒకరు ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజుల పాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆమేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనా వేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టిపారేసింది. మంగళవారం తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ స్పందిస్తూ గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది. గతంలోచైనా చేసిన యుద్ధ విన్యాసాల కంటే ఇది తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది.

# కేరళపై కేంద్రం వివక్ష




కేరళలోని వామపక్ష ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఆ రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, అటువంటి రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కత్తిగట్టినట్టు వ్యవహరించడం దారుణమని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ విమర్శించారు. కేరళ వామపక్ష ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రజలకు మద్దతుగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు ఆధ్వర్యాన సంఘీభావ సభ విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విజూ కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని రంగాల్లో ప్రత్యామ్నాయ విధానాలతో కేరళ ముందుకు సాగుతోందన్నారు. అక్షరాస్యత, వైద్య సౌకర్యాలు, కనీస వేతనాలు, భూ పంపిణీ, పౌరసరఫరాల వ్యవస్థ, రైతు పంటకు మద్దతు ధర, కార్మికులు, వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ఎనిమిది రకాల కూరగాయల పంటలతో సహా అన్ని పంటలకూ మద్దతు ధరలు ఇచ్చి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతు భరోసా పేరుతో ఇటీవల రైతులకు సహాయం చేస్తోందని, కానీ కేరళలో మొదటి నుంచి పంచాయతీల ద్వారా రూ.32 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందిస్తోందన్నారు. వ్యవసాయ కార్మికులకు రోజువారీ వేతనం రూ.700, అసంఘటిత కార్మికులకు వెయ్యి రూపాయల కనీస వేతనం అమలు చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.14 వేల వేతనాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఎయిర్‌పోర్టును ప్రైవేట్‌వారికి కాకుండా తమకు అప్పగించాలని కేరళ ప్రభుత్వం కోరినా కేంద్రం నిరాకరించిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కేరళకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్లో కోతలు విధిస్తుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్తంభింపజేయడం వల్ల ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎపికి జగన్ ప్రభుత్వ హయాంలో రుణ పరిమితులు విధించని కేంద్రం, కేరళకు మాత్రం విధించిందని చెప్పారు. వయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తులో వందల మంది మరణించడంతో పాటు వేలకోట్ల ఆస్తి నష్టం జరిగిందని, అయినా జాతీయ విపత్తు నిధి నుంచి కేరళ రాష్ట్రానికి కేంద్రం రూపాయి కూడా సహాయం చేయలేదన్నారు.

# సిరియాపై ఇజ్రాయిల్ విధ్వంసకాండ



డమాస్కస్ : సిరియా వ్యాప్తంగా ఇజ్రాయిల్ భారీగా విధ్వంసానికి తెగబడుతోంది. సిరియా భూభాగం లోపలకు ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకుపోయాయని సిరియా ప్రతిపక్ష యుద్ధ పర్యవేక్షక సంస్థ తెలిపింది. సిరియా నావికాదళాన్ని మొత్తంగా నాశనం చేశామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ప్రకటించారు. దక్షిణ సిరియాలో నిస్సైనికీకరణ మండలాన్ని ఏర్పాటు చేస్తామని రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ పేర్కొన్నారు. సిరియాలో తీవ్రవాదం వేళ్ళూనుకోకుండా నివారించేందుకే ఈ చర్యలని చెప్పారు. అసద్ పంథాను ఎవరు అనుసరించినా వారికి అసద్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. అసద్‌ను పదవీచ్యుతుడిని చేసిన తర్వాత బఫర్ జోన్‌లోకి ప్రవేశించామని ఇజ్రాయిల్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఆ ప్రాంతాన్ని దాటి ఇంకా ముందుకెళ్లాయా లేదా అనేది స్పష్టంగా తెలియరాలేదు. ఈ బఫర్ జోన్‌ను 50ఏళ్ళ క్రితం ఏర్పాటు చేశారు. అయితే రాజధాని డమాస్కస్ లోపలకు చొచ్చుకు వెళ్ళామనడాన్ని ఇజ్రాయిల్ తిరస్కరిస్తోంది. గత 48గంటల్లో 350కి పైగా వైమానిక దాడులకు పాల్పడ్డామని మిలటరీ ప్రకటించింది. దేశంలోని వ్యూహాత్మక ఆయుధ నిల్వల కేంద్రాలను చాలావరకు ధ్వంసం చేసేశామని తెలిపింది. తీవ్రవాదుల చేతుల్లోకి ఆ ఆయుధాలు వెళ్ళకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ దాడులు జరిపామంటూ సమర్ధించుకుంది. సిరియా నావికాదళానికి చెందిన రెండు నౌకాశ్రయాలపై ఒకేసారి క్షిపణి నౌకలతో దాడి చేశామని మిలటరీ తెలిపింది. అక్కడ మొత్తంగా 15నౌకలు వున్నాయని పేర్కొంది. అయితే వాటిల్లో ఎన్ని నౌకలపై దాడి చేశామన్నది వివరించలేదు. సోవియట్ శకానికి చెందిన ఆరు క్షిపణి నౌకలు దాడికి గురయ్యాయని ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థ అంబ్రే వెల్లడించింది. కాగా ప్రస్తుతం సిరియాలో ఎక్కువ భాగాన్ని నియంత్రిస్తున్న హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) నేతృత్వంలోని తీవ్రవాద గ్రూపుల నుండి ఎలాంటి స్పందన వెలువడలేదు.

# తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదు

న్యూఢిల్లీ: తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. తెలంగాణ లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు అవకాశం లేదని పరోక్షంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం లోక్ సభలో బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ముడి ఇనుము నిల్వల కేటాయింపు అంశాన్ని పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ లేవనెత్తారు. ఈ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలోని మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలలో తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టీఎస్ఎండీసీఎల్) కు ఎలాంటి ముడి ఇనుము, ఖనిజ నిల్వలు కేటాయించలేదని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 65.20 చదరపు కిలోమీటర్ల పరిధిలో ముడి ఇనుము, ఖనిజ నిల్వల కోసం 2019లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ఉక్కు శాఖ తో పాటు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ పరిశీలించాయని తెలిపారు. ఈ పరిశీలనలో తెలంగాణలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఆధ్వర్యంలో సమీకృత స్టీల్ ప్లాంట్ సాధ్యం కాదని పరిశీలనలో స్పష్టమైందని చెప్పారు. ముడి ఇనుము, ఖనిజ ఏరియా ను రిజర్వు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను 2021లో రాష్ట్రానికి తిరిగి పంపించినట్టు సమాధానంలో స్పష్టం చేశారు.

# అరుదైన లోహాలను కొల్లగొట్టేందుకు మోడీ సర్కార్ కసరత్తు



చెన్నై : దేశ ప్రజలపై భారాలు మోపుతూ, ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ దేశంలోని బడా కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్జేస్తోందని సీపీఐ(ఎం) సమన్వయకర్త, పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ విమర్శించారు. దేశంలో అత్యంత అరుదైన ఖనిజాలను కూడా భూగర్భం నుంచి వెలికి తీసి ఆ సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ సిద్ధమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడులోని దిండిగల్ జిల్లాలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. మదురైలో టంగ్‌స్టన్ సహా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అత్యంత అరుదైన ఖనిజాలను తవ్వితీసి బడా కార్పొరేట్లకు కోట్లవర్షం కురిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కార్యాచరణ ప్రకటిం చిందని, ఈ దుర్మార్గమైన విధానాన్ని ప్రజలందరూ తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మదురైలో అరుదైన టంగ్‌స్టన్ ఖనిజ తవ్వకాలను చేపట్టాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించడాన్ని కరత్ ఈ సందర్భంగా స్వాగతించారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు కూడా వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు జి రామకృష్ణ, కేంద్ర కమిటీ సభ్యులు యు వాసుకి నాయకులు పాల్గొన్నారు.

# పెరిగిన మానవ అక్రమ రవాణా

వియన్నా : అంతర్జాతీయంగా మానవుల అక్రమ రవాణా పెరిగిందని ఐక్యరాజ్య సమితి సంస్థ యుఎన్ఓడిసి పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఒక నివేదికను వెలువరించింది. 2019లో కరోనా ముందు నాటి స్థాయితో పోల్చితే 2022లో ఈ అక్రమ రవాణా బాధితుల సంఖ్య 25శాతం మేరా పెరిగిందని పేర్కొంది. వ్యక్తుల అక్రమ రవాణాపై 2024 గ్లోబల్ రిపోర్ట్‌ను మాదకద్రవ్యాలు, నేరాలపై ఐక్యరాజ్య సమితి కార్యాలయం (యుఎన్ఓడిసి) ప్రచురించింది. ఇందుకు దారిద్ర్యం, ఘర్షణలు, వాతావరణ విపత్తులు వంటి అంశాలను కారణాలుగా చూపింది. వీటివల్ల ప్రజలు దోపిడీకి గురి కావడానికి అవకాశాలు పెరిగాయని పేర్కొంది. బాలల రవాణా, బలవంతంగా కార్మికులను తరలించడం, అలాగే బలవంతంగా నేరాలు చేయించడం వంటి అంశాలు కూడా ఇదే కాలంలో పెరిగాయని ఆ నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా చూసినట్లైతే వెట్టి చాకిరి కోసం తరలించే బాధితుల సంఖ్య 2019తో పోలిస్తే 2022లో 47 శాతం పెరిగింది. బాలల బాధితుల సంఖ్య 31 శాతం పెరిగింది. ఇక బాలికల అక్రమ రవాణా 38 శాతం పెరిగిందని నివేదిక పేర్కొంది. 156 దేశాలకు చెందిన డేటాను ఈ నివేదిక విశ్లేషించింది. ప్రపంచవ్యాప్తంగా 2022లో ఈ అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు, బాలికలు 61 శాతం వున్నారని వెల్లడించింది. వీరిలో 60శాతం మంది బాలికలను లైంగిక దోపిడీ కోసమే బలవంతంగా తరలించారని పేర్కొంది. ఆన్‌లైన్ కుంభకోణాలతో సహా బలవంతంగా నేరాలకు పాల్పడేలా చేయడం కూడా బాగా పెరిగిందని పేర్కొంది. 2016లో ఇటువంటి నేరాల సంఖ్య కేవలం ఒక్క శాతమే వుండేదని 2022నాటికి 8శాతానికి పెరిగిందని నివేదిక తెలిపింది.

ఇందుకు పాల్పడేవారిని జవాబుదారీగా చేయడానికి బలోపేతమైన క్రిమినల్ జస్టిస్ చర్యలు తీసుకోవాల్సి వుందని యుఎన్ఓడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఘడా వాలీ పిలుపిచ్చారు. బాధితులను కాపాడేందుకు, దీన్నుండి బయటపడిన వారికి సాయమందించేందుకు దేశాల మధ్య సహకారం కూడా పెరగాల్సి వుందన్నారు.

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

## కేంద్రానికి రూ.62వేల కోట్ల డివిడెండ్



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మొండి బాకీల నియంత్రణలో మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల స్థూల నిరర్థక ఆస్తులు 3.12 శాతానికి దిగివచ్చాయని పేర్కొంది. 2018 మార్చి నాటికి జిఎన్‌పిఎ ఏకంగా 14.98 శాతంగా ఉందని వెల్లడించింది. ఎన్‌పిఎల గుర్తింపు, రీక్యాపిటలైజేషన్, రిజల్యూషన్, సంస్కరణలు తదితర కీలకమైన నాలుగు ప్రభుత్వ చర్యల వల్ల ఎన్‌పిఎలు తగ్గాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఎన్‌పిఎల పరిష్కారానికి 2015 నుంచి చేపట్టిన సంస్కరణలు బ్యాంక్‌ల పారుబకాయిల తగ్గుదలకు దోహదం చేశాయని పేర్కొంది. మరోవైపు బ్యాంక్‌ల మూలధన నిష్పత్తి 393 బేసిస్ పాయింట్లు పెరిగి 15.43 శాతానికి పెరిగింది. ఇది 2015 మార్చి నాటికి 11.45 శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పిఎస్‌బిలు రూ.1.41 లక్షల కోట్ల నికర లాభాలు సాధించాయి. ఇంతక్రితం 2022-23లో రూ.1.05 లక్షల కోట్ల లాభాలను నమోదు చేశాయి. 2024-25 ప్రథమార్థంలో రూ.0.86 లక్షల కోట్ల నికర లాభాలు ప్రకటించాయి. గడిచిన మూడు సంవత్సరాల్లో పిఎస్‌బిలు రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను అందించాయి. "దేశంలోని ప్రతీ మూలకు ఆర్థిక సాధికారతను చేర్చడానికి పిఎస్‌బిలు తమ దృష్టిని కొనసాగిస్తున్నాయి. వాటి మూలధన సామర్థ్యం మెరుగుపడింది. మొండి బాకీలు తగ్గడంతో.. ఆస్తులు మెరుగుపడుతున్నాయి. ప్రభుత్వం పైనా ఆధారపడకుండా మార్కెట్ల నుంచి మూలధనాన్ని సమకూర్చుకుంటున్నాయి." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశంలో 54 కోట్ల జన్ ధన్ యోజన ఖాతాలు తెరువబడ్డాయని.. అదే విధంగా 52 కోట్ల సెక్యూరిటీ రహిత రుణాలను జారీ చేశామన్నారు. పిఎం ముద్ర, స్టాండ్ అప్ ఇండియా, పిఎం స్వనిధి, పిఎం విశ్వకర్మ పథకాల్లో అధిక రుణాలు జారీ చేశామన్నారు. దేశంలోని వాణిజ్య బ్యాంక్‌ల్లో 2014 నాటికి రూ.61 లక్షల కోట్లుగా ఉన్న రుణాల జారీ.. 2024 మార్చి ముగింపు నాటికి రూ.175 లక్షల కోట్లకు చేరింది. 2014 నాటికి దేశంలో 1,17,990 బ్యాంక్ శాఖలు ఉండగా.. 2024 సెప్టెంబర్ నాటికి 1,60,501 శాఖలకు పెరిగాయి. ఇందులో 1,00,686 శాఖలు గ్రామీణ, చిన్న పట్టణాల్లో ఉన్నాయి.




# ఎలన్ మస్క్ సంపదకు ట్రంప్ కార్డ్

వాషింగ్టన్ : టెస్లా అధినేత ఎలన్ మస్క్ సంపద ఆయన స్పేస్ ఎక్స్ కంపెనీ రాకెట్ల కంటే వేగంగా దూసుకుపోతోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందిన తర్వాత హద్దులు లేకుండా ఎగిసింది. గడిచిన రెండేళ్లలోనే రెట్టింపు అయ్యింది. వ్యక్తిగత సంపద పరంగా మస్క్ ఏకంగా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.33 లక్షల కోట్లు. తన స్పేస్‌ఎక్స్‌లోని అంతర్గత వాటా విక్రయంతో మస్క్ సంపద దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన దాఖలాలు లేవు. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. కాగా.. ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు మస్క్ మద్దతునివ్వడంతో ఆ తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 65 శాతం పెరగడం విశేషం.

# దూసుకుపోయిన భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం

రియల్ ఎస్టేట్ రంగంలో ఈ ఏడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు నగం రోజులే మిగిలి ఉంది. భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం 2024లో బలమైన డిమాండ్, విభిన్న వృద్ధి, పెట్టుబడిదారులకు మంచి లాభాలు చేకూర్చింది. ఈ సంవత్సరం ఒక మైలురాయి సంవత్సరంగా సెట్ చేయబడింది. రికార్డ్-బ్రేకింగ్ ఆఫీస్ లీజులు, రెసిడెన్షియల్ సేల్స్ రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ముఖ్యమైన విదేశీ పెట్టుబడులు,



బహుళజాతి సంస్థల విస్తరణలు ఈ రంగం వృద్ధి సాధించాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ ఏడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు సగం రోజులే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ రంగంలో ఏడాది చివరి నాటికి రూ.5.10 లక్షల కోట్ల విలువైన ఇళ్లు అమ్ముడవుతాయని అంచనా. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశ గృహాల మార్కెట్ చాలా బలమైన స్థితిలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన నెలల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించవచ్చు. 2024లో దేశంలోని టాప్ 7 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బలమైన స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా నివేదిక ప్రకారం.. ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని 7 ప్రధాన నివాస మార్కెట్లలో రూ. 5.0 లక్షల కోట్ల విలువైన 3.05 లక్షల ఇళ్లు విక్రయించబడతాయని అంచనా. ఈ ఏడు నగరాలు ఢిల్లీ-%చీజ=%, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పూణె, హైదరాబాద్. 48.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5,10,000 కోట్ల విలువైన 3,00,000 ఇళ్లను ఈ ఏడాది చివరి నాటికి విక్రయించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్ఎల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.

# అత్యాధునిక ఎవి ఉత్పత్తుల ఆవిష్కరణ

సమావేశాల నిర్వహణలో అత్యాధునిక ఆడియో, వీడియో టెక్నాలజీ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రముఖ ఆడియో టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన సెన్‌హైజర్, వీడియో కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్స్ సంస్థ క్రెస్ట్రాన్ సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెన్‌హైజర్ ఇండియా సేల్స్ డైరెక్టర్ నవీన్ శ్రీధరా,
క్రెస్ట్రోన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గగన్ వర్మ మాట్లాడుతూ.. భారత్‌లో ఆడియో, వీడియో పరిశ్రమ 30-40 శాతం వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. సెన్‌హైజర్ టీమ్‌కనెక్ట్ ఫ్యామిలీలో భాగంగా ట్రూ వాయిస్‌లిఫ్ట్ సొల్యూషన్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రొఫెషనల్ సెట్టింగ్‌లలో మెరుగైన కమ్యూనికేషన్ కోసం ఇవి దోహదం చేయనున్నాయన్నారు. అదనపు మైక్రోఫోన్‌ల అవసరం లేకుండా గది అంతటా స్పష్టమైన ఆడియోను అందిస్తాయన్నారు.

# ‘దత్త జయంతి’కి విస్తృత ఏర్పాట్లు



గోదావరీ తీరస్థ పుణ్యతీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో దత్తాత్రేయ నవరాత్రి వేడుకల ముగింపు దినమైన శని వారం దత్త పౌర్ణమి ఉత్సవ నిర్వహణ కోసం విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు. గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేహుడు, దేవుడు అయిన దత్తాత్రేయ దివ్య మంగళ పాల రాతి విగ్రహం కలిగి, మిగుల మనోజ్ఞమయినదియై ఉంది. కృత, త్రేతా యుగాల్లో విష్ణుమూర్తి రాక్షస సంహారార్ధం భువిపై అవతరించారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడు గురువు. అలాంటి గురు స్వరూపానికి మూలం దత్తాత్రేయుడు, కలి యుగంలో మానవ జాతికి జ్ఞాన కాంతులను ప్రసరింప జేసేందుకు గురు రూపంలో దత్తాత్రేయుడు అవత రించిన దినమే మార్గశిర పౌర్ణమి అనగా ‘దత్త పౌర్ణమి... అనసూయా, అత్రి మహామునికి జన్మించిన దత్తుని అవతారం మహిమాన్వితం. భగవంతుడే తనకు కుమారునిగా రావాలని అత్రి ముని తపమాచరించి, తత్ఫలితంగా భగవంతుని ప్రసన్నం చేసుకోవడం జరిగింది. అదే తరుణంలో అనసూయ పాతివ్రత్య మహత్యాన్ని లోకానికి చాటడానికి త్రిమూర్తులు భిక్షార్థులై ఆమె ఆశ్రమానికి విచ్చేస్తారు. వారిని పసిపాపలుగా మార్చి, తన స్తన్యములతో వారి కడుపులను నింపిన పరమ సాధ్వి అనసూయ మాతృ హృదయానికి సంతసించి, ప్రసన్నులైన ముల్లోకా ధిపతులు ఏమి వరం కావాలో కోరుకొమ్మని వరమీయగా, త్రిమూర్తుల అంశతో తమకు పుత్రుని ప్రసాదించమని కోరిన అనసూయ కోరిక తీర్చేందుకు త్రిమూర్తుల ఆత్మజుడైన దత్తునకు దత్తుడు గురుమూర్తిగా, అవదూతగా అవత రించాడు. జన్మ కర్మ, గుణ, రూప, మాయ, నాశనాలు లేని సర్వాంత ర్యామియైన దత్తాత్రేయుని జన్మదిన వేడుకలను క్షేత్రంలో ఏటా సాంప్రదాయ రీతిలో నిర్వహించడం సత్సాంప్రదాయంగా వస్తున్నది. ఈ నేపథ్యంలో, గోదావరి తీరంలో వెలసి, విదర్భ రాజుకు దత్తాత్రేయ మహర్షి ధర్మమార్గాన్ని ఉపదే శించిన చారిత్రాత్మక స్థలంగా వాసి కెక్కిన క్షేత్రంలో ఘనంగా దత్త నవరాత్రి వేడుకలను నిర్వహి స్తున్నారు. మార్గ శిర పౌర్ణమి తిథి సందర్భంగా, దత్తాత్రేయ జన్మ తిథి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు ద్వారం నిరంజన్, గురు ప్రసాద్, ప్రదీప్, ఆత్రేయ శర్మ, కశజ్జల శేఖర్, బాలకృష్ణ, పనతుల వేంకట రమణ శర్మ, తాడూరి బలరామ శర్మ, బల్యపెల్లి ప్రసాద్, ప్రత్యేక అర్చనలు, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దత్త జయంతిని పురస్కరించుకుని శని వారం ఉదయం పంచోపనిషత్ నమక చమక యుక్త రుగ్వేద పవమాన సూక్త మహన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు, సాయంత్రం 5:00 గంటల నుండి దివ్య దర్శనం రాత్రి 7:00 గంటలకు తొట్టి ఉత్సవం, 9:00 గంటలకు స్థానిక వేద పండితులచే వేద ఘోష, మహా మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణం, మహదా శీర్వచనం,10:00 గంటలకు సుప్రసిద్ధ పౌరాణికులు, సంస్కృతాంధ్ర పండితులచే గురుచరిత్ర పురాణ కాలక్షేపం గంటల నుండి భజన కార్యక్రమాలు ద్వారం వంశీకుల పర్యవేక్షణలో, అర్చకత్వంలో, భక్తజన భాగస్వామ్యంతో నిర్వహించ నున్నారు. అధిక సంఖ్యాకు లైన భక్తులు రాత్రంతా దేవాలయంలో భక్తి సంగీతాలు, భగవన్నామ స్మరణలతో జాగరణ చేయనున్నారు.

# నేటి శక్తి పొదుపు రేపటి భవితకు భరోసా

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 14 డిసెంబర్ రోజున "జాతీయ శక్తి పొదుపు దినం (నేషనల్ ఎనర్జీ కన్‌జర్వేషన్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో శక్తి వనరుల పాత్ర అనిర్వచనీయం. దేశ ప్రగతిని కొలిచే ప్రమాణంగా తలసరి శక్తి వినియోగాన్ని తీసుకుంటారు. వివిధ కేంద్రాల్లో ఉత్పత్తి అవుతున్న శక్తిని ఆదా చేస్తూ, అవసరం మేరకు మాత్రమే విడుదల చేస్తూ, దేశాభివృద్ధికి బాటలు వేయడానికి 2002లో భారత ప్రభుత్వం "బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియెన్సీ" అనే సంస్థను నెలకొల్పడం జరిగింది. ఉత్పత్తి అవుతున్న శక్తిలో ప్రసార నష్టాలు, పంపిణీ నష్టాలను తగ్గిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతగా శక్తి వినియోగాన్ని విచక్షణతో చేయాల్సిన సమయం ఆసన్నమైనది.

శక్తి వినియోగంలో భారతం:

ప్రపంచ దేశాల్లో చైనా, అమెరికా తర్వాత మూడవ అతి పెద్ద శక్తి వినియోగ దేశంగా భారత్‌కు పేరు ఉంది. 2023-24 వివరాల ప్రకారం భారత్‌లో తలసరి విద్యుత్తు ఉత్పత్తి 1,395 కెడబ్ల్యూహెచ్‌గా నమోదు అయ్యింది. ఇందులో 43 శాతం వరకు హైడ్రో పవర్ ఉత్పత్తి అవుతున్నది. అత్యధిక తలసరి విద్యుత్తు వినియోగ దేశాల జాబితాలో 53,929 కెడబ్ల్యూహెచ్‌తో ఐస్‌ల్యాండ్ ప్రథమ స్థానంలో ఉండగా నార్వే (28,056 కెడబ్ల్యూహెచ్), కువైట్ (21,076 కెడబ్ల్యూహెచ్), ఖతార్ (20,023 కెడబ్ల్యూహెచ్), యూఏఈ (17,342 కెడబ్ల్యూహెచ్) లాంటి దేశాలు జాబితా తొలి స్థానాలను దక్కించుకున్నాయి. 2023 వివరాల ప్రకారం భారత దేశంలో తలసరి ఎనర్జీ వినియోగం 985 కెడబ్ల్యూహెచ్ నమోదైనది. ఒక సాధారణ భారతీయ కుటుంబంలో వినియోగించే విద్యుత్‌లో 30 శాతం వరకు వృధా కావడం సోచనీయమే కాదు ఆక్షేపణీయం కూడా.

సుస్థిర శక్తికి ప్రతి యూనిట్ పొదుపు ముఖ్యమే:

జాతీయ శక్తి పొదుపు దినం-2024 థీమ్‌గా "సుస్థిర శక్తి : ప్రతి వాట్ ముఖ్యమే" అను అంశాన్ని తీసుకున్నారు. వ్యక్తులు, కుటుంబాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ సంస్థలు లాంటి అన్ని క్షేత్రాల్లో శక్తి పొదుపు విధానాలను పాటిస్తూ, సుస్థిర పొదుపు బాటన నడవాలి, ఉత్పాదకత పెంచాలి. శక్తిని పొదుపు చేయడం అంటే ఉత్పత్తి చేయినట్లే అని ప్రచారం చేయాలి. శక్తి వినియోగం తగ్గితే పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇచ్చినట్లే అని నమ్మాలి. రేపటి ప్రకాశవంతమైన సమాజానికి నేటి శక్తి పొదుపు ఆధారం అని తెలపాలి. శక్తి ఉత్పత్తి, వినియోగాలను తగ్గిస్తే భూమండలం నివాసయోగ్యంగా తయారు అవుతుంది.

శక్తి లేనిదే ప్రపంచం అంతా చీకటే. శక్తి లేనిదే ఒక్క క్షణం కూడా గడవదు. మనల్ని నడిపిస్తున్నది శక్తి మాత్రమే. ఉత్పత్తి అవుతున్న శక్తిని సక్రమంగా, సమర్థవంతంగా వాడుకోవడం, అనవసర నష్టాలను అదుపు చేయడం మన కనీస కర్తవ్యం. అనవసర కార్యాలకు శక్తిని వాడుకోవడం, వృధా చేయడం నేర సమానమని గమనిస్తూ ప్రతి యూనిట్ విద్యుత్తును సక్రమంగా వినియోగించుకుంటూ రేపటి ప్రపంచానికి దారి దీపంగా నిలుద్దాం, విద్యుత్ కొరత లేని భారతాన్ని నిర్మిద్దాం.

# అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బెంగళూరు గురుగ్రామ్‌లలో

## పర్యావరణ, జీవవైవిధ్యం కోసం ‘వసుంధర’ కార్యక్రమం



న్యూఢిల్లీ, డిసెంబర్ 11, 2024: అమెరికన్ ఎక్స్‌ప్రెస్, సేఫ్ వాటర్ నెట్‌వర్క్‌తో భాగస్వామ్యంతో, బెంగళూరు గురుగ్రామ్‌లలో పర్యావరణ స్థిరత్వం, జీవవైవిధ్య పరిరక్షణ వాతావరణ స్థితిస్థాపకతను ప్రోత్సహించడానికి రూపొందించిన మూడేళ్ల కార్యక్రమం వసుంధర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. వసుంధర యొక్క విజన్ ప్రాంతీయ ప్రభావం ఈ కార్యక్రమం రెండు నగరాల్లో నీటి వనరుల నిర్వహణ, సుస్థిర వ్యవసాయం, జీవవైవిధ్య పరిరక్షణ పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యతనిస్తుంది. బెంగళూరు: ఐవరఖండపుర సరస్సు చుట్టూ, స్థానిక నీటి లభ్యతను పెంచడానికి బాహ్య వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రోగ్రామ్ వసుంధర 18-మిలియన్-లీటర్ వర్షపునీటి హార్వెస్టింగ్ నిర్మాణాన్ని నిర్మిస్తోంది. సంఘంలో స్థితిస్థాపకతను పెంపొందిస్తూ స్థానిక నీటి సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ. అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఇండియా సీఈఓ, కంట్రీ మేనేజర్ సంజయ్ ఖన్నా మాట్లాడుతూ, "అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో, కమ్యూనిటీలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. గురుగ్రామ్: ఆరావళి ప్రాంతంలో, 15,000 చెట్లను నాటడం మరియు 10,000 హెక్టార్లలో భూమి పునరుద్ధరణతో సహా అటవీ నిర్మూలన పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ ప్రధానమైనది. ఈ చర్యలు గ్రీన్ కవర్‌ను పెంచుతాయి, జీవవైవిధ్యాన్ని పెంచుతాయి ప్రాంతం యొక్క వాతావరణ స్థితిస్థాపకత ప్రయత్నాలకు మద్దతు ఇస్తాయి. కర్బన ఉద్గారాలను తగ్గించడం పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తూ సౌరశక్తితో పనిచేసే పరిష్కారాలు కీలకమైన బహిరంగ ప్రదేశాలలో కూడా అమలు చేయబడతాయి. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో కార్పొరేట్ సస్టైనబిలిటీ హెడ్ మాడ్జ్ థామస్ ఇలా వ్యాఖ్యానించారు, "వసుంధర అనేది స్థానిక నిశ్చితార్థం విద్య ద్వారా ఒత్తిడిలో ఉన్న నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి పర్యావరణ పురోగతిని సాధించడం. వ్యవసాయం పరిరక్షణలో చిన్న సూక్ష్మ పరిశ్రమలను ప్రారంభించడానికి 85 గ్రామాల నుండి దాదాపు వెయ్యి మంది మహిళలు శిక్షణ వనరులను పొందుతారు. సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌లు భాగస్వామ్యాల వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ ఇలా పంచుకున్నారు, "అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌తో ప్రోగ్రామ్ వసుంధరను నడిపించడం మాకు గౌరవంగా ఉంది, ఇది సమాజ భాగస్వామ్యం మరియు పర్యావరణ పునరుద్ధరణలో పాతుకుపోయింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332